
హాజరైన మహిళా రైతులు, మాట్లాడుతున్న ఎంపీ గుత్తా

సంకల్ప సిద్ధిలో భాగస్వామ్యం కావాలి


● త్రిపురారంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

20

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

గురువారం 24 ఆగస్టు 2017



కాలుష్యంపై.. యుద్ధం

● కాలుష్యకారక పరిశ్రమలపై ఊపందుకుంటున్న ప్రజా ఉద్యమాలు

● యాజమాన్యాల ఉక్కిరిబిక్కిరి

వివరాలు 8లో...

కాలుష్యకారక కెమికల్ పరిశ్రమల(బల్క్ డ్రగ్)పై ప్రజలు యుద్ధం ప్రకటించనున్నారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ కొత్త రసాయన పరిశ్రమల ఏర్పాటును అడ్డుకుంటుండటంతో యాజమాన్యాలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. ఇప్పటికే ఏర్పాటు చేసిన పరిశ్రమలు వాయు, జల కాలుష్యంతో ప్రజల ఆయు ప్రమాణాలను హరించివేస్తున్నాయి. చిన్నారుల మొదలు వృద్ధుల వరకు భయంకర క్యాన్సర్ వ్యాధుల బారిన పడుతున్నారు. ఇక ఈ రసాయనాలను పారబోస్తున్న చెరువులు, కుంటల్లోని నీటిని తాగి జంతువులు మృత్యువాతపడుతుండటంతో జనం ఉద్యమానికి ఊపిరిలూదుతున్నారు.




భూసార పరీక్షలకు మట్టిని జల్లెడ పడుతున్న దృశ్యం


సేకరించిన మట్టి నమూనా



“రైతును రాజుగా చూడాలి.. రైతులంటే సమాజంలో నెలకొన్న చులకనభావం పోవాలి.. అందుకు శాస్త్రీయ దృక్పథాన్ని మేల్కొలిపి భూసారానికి అనుగుణంగా పంటల సాగయ్యేలా చూడాలి. భూమిని నమ్ముకున్న రైతు ఎక్కువ దిగుబడులు సాధించి కాలుమీద కాలు వేసుకోవాలి.. ఆ రోజుల్ని తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చేందుకు వ్యవసాయశాఖాధికారులు అంకితభావంతో పనిచేయాలి”

● బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్

భూసారం... నిస్సారం

● మట్టి మూటలు విప్పని మినీ ల్యాబ్‌లు

● ప్రధాన పరీక్ష కేంద్రానికి చేరని నమూనాలు

● ఫలితాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం

● సమగ్ర రైతు సర్వేలో వ్యవసాయ సిబ్బంది

● భూసార పరీక్షల్లో తాత్సారం



వివరాలు 7లో...

వ్యవసాయ భూముల్లో సారాన్ని లెక్కించేందుకు రెండేళ్లకు ఒకసారి చేపట్టే భూసార పరీక్షల ఫలితాలు నిస్సారమవుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బూడిదరంగు, నల్లరేగడి, ఎర్రచల్క భూములు విస్తరించి ఉన్నాయి. ఆయా భూముల్లో నిక్షిప్తమైన సారాన్ని లెక్కించేందుకు జరుగుతున్న భూసార పరీక్షల నిర్వహణ ప్రక్రియ మందగమనంలో సాగుతోంది. దీంతో గ్రామీణ ప్రాంత రైతాంగానికి సకాలంలో ఫలితాలు అందడంలేదు.


భూసార పరీక్షలు చేస్తున్న అధికారి

గోదావరి జలాలు వస్తాయంటే..

ఆనందమే

● కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులు, ప్రజా సంఘాలు

● చిట్యాలలో జేసీ సమక్షంలో సమావేశం

3


హాజరైన ప్రజాసంఘాల నేతలు, మాట్లాడుతున్న జేసీ


నల్లగొండలో బైక్ ర్యాలీ, మాట్లాడుతున్న గద్దర్

20

అట్టడుగు వర్గాల..

రాజ్యాధికారం కోసమే

● టీ-మాస్ ఆవిర్భావం

● గళమెత్తిన ప్రజా యుద్ధనౌక గద్దర్

● ఫ్యూడల్ దొరల చేతిలో తెలంగాణ

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక..

జానపదం

● ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

● జిల్లాకేంద్రంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

20



జిల్లాకేంద్రంలో కళాకారుల ప్రదర్శన ర్యాలీ

తరుగులు

జీవితాలకు వెలుగులు..

- నిత్యం మోరీలతో సావాసం
- రోజంతా కష్టించినా రూ.200 ఆదాయం



రామగిరి: ఏదైనా వస్తువు పొరపాటున డ్రైనేజీలో పడితే ఇక అది మనకొద్దులే అని చాలామంది అనుకుంటారు. పోయిందిలే అనుకుని చేసేదేమీలేక వెనుదిరుగుతారు. మురుగునీరు కాళ్లమీదో.. చేతుల మీదో పడితే వెంటనే కడుక్కుంటారు. చాలామంది స్నానమే చేస్తారు. ఇది మానవ నైజం. పారిశుధ్య కార్మికులైనా డ్రైనేజీల్లో నేరుగా చేతులు పెట్టరు. సంబంధిత పరికరాలతోనే విధులు నిర్వహిస్తారు. జలకడుగులకు డ్రైనేజీలే జీవితం. ముక్కులదిరిపోయే దుర్వాసన పంటిబిగువున దిగమింగుతూ డ్రైనేజీల్లో నిత్యం వెతుకులాడుతుంటారు. ఇంతకూ జలకడుగులు ఎవరు? వారి జీవనవిధానం ఏమిటి? అనే అంశాలపై 'ఆంధ్రజ్యోతి' కథనం..

జలకడుగులంటే?

'పొట్టకూటి కోసం జెర్రిపోతులాట' అన్నట్లు ఎవరి వృత్తి వారిది. అందరూ అసహ్యంచుకునే డ్రైనేజీలను చేతులతో పిసుకుతూ.. వాటి నుంచి కంపును ఇంపుగా భరిస్తూ.. గంటల కొద్దీ వాటిల్లో వెతుకులాడి కుటుంబాలను పోషించుకునేవారే ఈ జలకడుగులు. జిల్లాలోని అన్నప్రధాన పట్టణాలతో పాటు నల్లగొండ పట్టణంలోని సిమెంట్ రోడ్, రవీంద్రనగర్, శివాజినగర్ వంటి ప్రాంతాల్లో స్వర్ణకారులు బంగారం, వెండి ఆభరణాలను తయారు చేస్తుంటారు. ఈ ఆభరణాలు తయారుచేసే క్రమంలో స్వర్ణకారుడికి కనిపించకుండా, కొన్ని తెలియకుండానే చిన్న చిన్న రవ్వలు, ఆకురాయి చూరా, వెండి పూజలు వంటివి ఎగిరిపోతుంటాయి. ఆభరణాలు తయారు చేయడానికి ఒప్పందం చేసుకునే సమయంలో స్వర్ణకారులు 10 గ్రాములకు కొంత తరుగు కింద తీసేస్తారు. అందుచే ఒక్క శాతం కన్నా తక్కువగా ఎగిరిపోయే చూరాలను, దుకాణం శుభ్రం చేస్తుంటే కసువులో కలిసిపోయే రజనను స్వర్ణకారులు అంతగా పట్టించుకోరు. వీటికోసమే జలకడుగులు వేట సాగిస్తారు.

జలకడుగుల పాత్ర ఇక్కడే..

స్వర్ణకారుల నుంచి ఎగిరిపోయిన ఆకురాయి చూరా, చిన్న చిన్న ముక్కలు వెతుక్కోవడానికి పారిశుధ్య కార్మికులు రంగంలోకి దిగుతారు. తెల్లవారుజామునుంచే జలకడుగులు స్వర్ణకారుల దుకాణాల ముందు వాలతారు. అక్కడి రోడ్లను బ్రష్‌లతో ఊడ్చుతారు. ఆ తర్వాత ఆ దుకాణాల ముందు ఉన్న మోరీల్లోకి బంగారు రజను కోసం గాలిస్తారు. ఈ సందర్భంగా మల మూత్రాదులు చేతుల్లోకి వచ్చినా వాటిని చేతులతో పక్కకు పడేసి, దుర్వాసన దిగమింగుతూ తమ పోరాటం కొనసాగిస్తారు. ఇలా వారం రోజులపాటు స్వర్ణకారులు దుకాణాలు ముందు రోడ్లను ఊడుస్తూ, మోరీలను జల్లెడ పడితే రూ.1000 నుంచి రూ.1500 మాత్రమే గిట్టుబాటు అవుతుందని, కనీసం కూలి కూడా గిట్టుబాటు కావడంలేదని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నిత్యం మోరీల్లో దేవులాడుతున్నందున రోగాల బారిన పడుతున్నామని చెబుతున్నారు. స్వర్ణకారుల తమ కష్టాన్నిగుర్తించి తరుచుగా పదో..పాతికో ఇస్తూ తమ జీవితాలకు ఆసరా ఇస్తున్నారని చెబుతున్నారు.



రోడ్లు ఊడవడానికి వంతులు..

స్వర్ణకారుల దుకాణాల ముందు రోడ్లు ఊడవడానికి ఈ జలకడుగులు వంతులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ రోజు ఒకరి ఊడిస్తే మరుసటి రోజు ఇంకొకరికి ఊడ్చే అవకాశం వస్తుంది. వీళ్ల నిరంతం ఇక్కడి డ్రైనేజీలను జల్లెడ పడుతున్నందున పారిశుధ్య కార్మికులకు అంతగా ఇక్కడ పనిఉండదు. వంతులప్రకారం ఊడ్చి మట్టిని ఎవరికివారు కుప్పలుగా పోసి వారం తర్వాత దానిని కడిగి శుద్ధి చేస్తారు. దీని ద్వారా దొరికే సన్నటి బంగారు ముక్కలతో వారానికి రూ.1500 వరకు సంపాదిస్తారు.

పొద్దంతా కష్టపడితే రెండు వందలే...



మల మూత్రాల మధ్య దుర్వాసన దిగమింగుతూ పొద్దంతా కష్టపడినా రూ.200 మాత్రమే దక్కుతున్నాయి. ఒక్కోసారి అంత కూడా రావడం కష్టతరం.. స్వర్ణకారులు ఇచ్చే పదో పాతికతో జీవితాలను గడుపుతున్నాం.

- బాపట్ల ముత్యం, జలకడుగు కార్మికుడు

ఏరోజుకారోజు వెళ్లదీయడమే...



మేము రోజంతా కష్టపడినా ఏ రోజు తిండి ఆ రోజు తినడానికే సరిపోతుంది. మా లాంటి నిరుపేదలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి. ప్రభుత్వ పథకాల్లో అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వ రుణాల మాలాంటి వారికి ఎప్పుడూ అందలేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మాకు సాయం అందించాలి.

- రాజేశ్వరి, జలకడుగు కార్మికురాలు

వలస వచ్చిన జలకడుగులు..

జలకడుగుల స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి, మచిలీపట్నం, సత్తెనపల్లి . ఆ ప్రాంతంలో వీరిని యానాదులుగా పిలుస్తారు. కూలినాలి పనులతో పాటు చేపలు పట్టడం వీరివృత్తి. అక్కడ వచ్చిన కరువు కారణంగా 20 ఏళ్ల క్రితం నల్లగొండ జిల్లాకు వలస వచ్చారు. మొదట్లో స్వర్ణకారుల దుకాణాల ముందు ఊడవడంతో పాటు ఇతరు పనులు చేసేవారు. ఈ క్రమంలో స్వర్ణకారుల షాపుల ముందే ఊడ్చుకుంటూ, డ్రైనేజీల్లో వెతుకులాడుతూ అక్కడ దొరికే బంగారపు రజనను అమ్మి జీవిస్తూ స్థిరపడ్డారు. రోజుకు అతి తక్కువ ఆదాయం వస్తున్నా అలవాటైన వృత్తిని మానుకోలేక, ఇతర పనులను చేయలేక జలకడుగులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పాతబస్తీ శ్రీకృష్ణనగర్‌కాలనీ సమీపంలో నివాసముంటున్నారు. కొందరు ఒక గది సొంత ఇంటిలో నివసిస్తుండగా, పలువురు స్లమ్ ఏరియాల్లో అద్దె ఇళ్లల్లో ఉంటున్నారు. ప్రభుత్వ పథకాలు తమవంటి పేదవారి దరి చేరడం లేదని చెబుతున్నారు. తమకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి తమ బతుకుల్లో మార్పు తీసుకురావాలని వేడుకుంటున్నారు.



పవిత్రతకు ప్రాధాన్యం

- చెర్వుగట్టులో దిద్దుబాటు చర్యలు
- కదిలించిన ఆంధ్రజ్యోతి కథనాలు
- ప్రతి నెలా ఉద్యోగులతో సమీక్షలు

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి): పవిత్రతకు ప్రాధాన్యమిస్తూ చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రంగం సిద్ధమైంది. ఆలయంలో ఆధ్యాత్మికత, పవిత్రతను కాపాడుతూ, పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ, దేవస్థానం ఉద్యోగులు, సిబ్బంది పనితీరుపై భక్తుల్లో విశ్వాసం పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. చెర్వుగట్టుపై 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల వరుస కథనాలు ప్రచురించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో దేవస్థానం అభివృద్ధికి రూ.10 కోట్ల విలువైన పనుల ప్రతిపాదనలను ఈవో సిద్ధం చేశారు. తిరుమల దేవస్థానం తరహాలో ఇక ప్రతి గురువారం ఆలయాన్ని శుద్ధి చేయాలని నిర్ణయించారు. అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది స్వయంగా ఈ సేవలో పాల్గొంటారు. ఒక గురువారం గుట్టపైన.. మరో గురువారం గుట్ట కింద పార్వతీ అమ్మవారి ఆలయం వద్ద శుద్ధి చేస్తారు. వీటికోసం మూడు వాషింగ్ స్ప్రేలను ఓ భక్తురాలు దేవాలయానికి విరాళంగా అందజేయనున్నారు. ఆలయ పవిత్రతపై ప్రతి అమావాస్యకు ముందు రోజు, అమావాస్య తదుపరి రోజు రెండు సార్లు ఇలా సమీక్షలు జరిపి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు వీక్షించడానికి దేవస్థానంపై రూ.2.50 కోట్లతో నిర్మించిన కల్యాణమండపంలో ఇక నుంచి ప్రతీ అమావాస్య సందర్భంగా లక్షపుష్పార్చన ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. దేవుడి దర్శనం తర్వాత బయటికి వెళ్లే భక్తులకు స్వామి వారికి నివేదించిన ప్రసాదం పెట్టడాన్ని ప్రారంభించారు. గతంలో పుష్కరిణి పక్కనే ఉన్న గోగర్భ జలంతో రామలింగేశ్వరుడికి తొలి అభిషేకం చేసేవారు. ప్రస్తుతం అది చెత్తాచెదారంతో నిండి ఉంది. దీనిని శుభ్రపర్చి చుట్టూ రాతి కట్టడాన్ని నిర్మించి గ్రిల్స్ ఏర్పాటు చేస్తారు. ఇక నుంచి ఈ నీటితో స్వామివారికి తొలిఅభిషేకం చేయాలని నిర్ణయించారు. చెర్వుగట్టులో ప్రస్తుతం అధర్వణ వేదం చదివే పండితుడు ఉండగా తాజాగా యజుర్వేదం, రుగ్వేదం పఠించే పండితులను దేవాదాయ శాఖ కమిషనర్ నియమించారు. సామవేదానికి ముగ్గురు పండితులు అవసరమవ్వగా ఇద్దరిని నియమించారు. మరొకరిని నియమించాల్సి ఉంది.



గుట్ట కింద నంది సర్కిల్ వద్ద రాజగోపురం

రూ.10 కోట్లతో అభివృద్ధి: ఈవో



దేవాలయాన్ని రూ.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఈవో సైకం అంజనా రెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.2 కోట్లతో దేవస్థానం గుట్టపై నాలుగు అం తస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. అన్నదాన సత్రం పక్కనే ఉన్న షెడ్డును తొలగించి ఆ స్థానంలో క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లలో తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు, కల్యాణమండపం చుట్టూ కోటి రూపాయలతో గ్యాలరీ, గుట్ట కింద నంది సర్కిల్ వద్ద రాజగోపురానికి కుడివైపున షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు వసతి గదులు, గుట్టపై భక్తుల వసతి కోసం రెండు షెడ్లతో పాటు రెండు టాయిలెట్ బ్లాకులు, భక్తల రద్దీ దృష్ట్యా గుట్టపై పుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించేలా ప్రతిపాదించారు. కల్యాణ మండపం వద్ద ప్రారంభమయ్యే ఈ పుట్‌ఓవర్ బ్రిడ్జిని నూతనంగా నిర్మించే క్యూకాంప్లెక్స్ కు అనుసంధానించేలా నిర్ణయించారు. దీనిని సొంత ఖర్చుతో ఏర్పాటు చేయడానికి ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి ముందుకు వచ్చారు.

గోదావరి జలాలు వస్తే ఆనందమే..

చిట్యాల: కరువుతో అల్లాడే నకిరేకల్ నియోజకవర్గానికి గోదావరి జలాలు వస్తాయంటే అందరికి సంతోషమేనని, కాని భూములు కోల్పోతున్న రైతులకు సరైన రీ తిలో న్యాయం చేయాలని కాళేశ్వరం ప్రా జెక్టు పర్యావరణ ప్రభావంపై బుధవారం చిట్యాలలో నల్లగొండ జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో భూ నిర్వాసితులు, పర్యావరణ వేతలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఈఈ జవహార్, ఆర్డీవో వెంకటచారి, ప్రాజెక్టు ఈఈ హైదర్‌ఖాన్‌లతో పాల్గొన్నారు.


ప్రజాభిప్రాయ సేకరణ సభకు హాజరైన ప్రజలు

రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తాం



ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తాం. ఈ ప్రాజెక్టు ద్వారా నకిరేకల్ నియోజకవర్గంలో 54వేలకుపైగా ఎకరాలకుసాగునీరు అందుతుంది. వచ్చే 9నెలల్లో ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువలను కూడ పూర్తి చేస్తాం.

- వేముల వీరేశం

పూర్తవుతుందో లేదో..?



కాళేశ్వరం ప్రాజెక్టును స్వాగతిస్తున్నాం. కానీ పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి లాంటి చిన్న కాలువలను 20ఏళ్లయిన ఇప్పటి వరకు పూర్తి చేయలేదని, అలాంటిది దాదాపు రూ. 80వేల కోట్ల తో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తవుతుందో లేదో.? రైతులకు సరైన పరిహారం ఇవ్వాలి.

- కంచర్ల భూపాల్‌రెడ్డి

మార్కెట్‌రేటు ప్రకారం చెల్లించాలి



ప్రాజెక్టులో భూమి కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించడమే కాకుండ ప్రభుత్వ పథకాల్లో తగినప్రాధాన్యత ఇవ్వాలి.

- చెర్కుపల్లి మహేష్, రైతు

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం



కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రభావం పై సేకరించిన అభిప్రాయాలను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు నివేదిస్తాం. ఈ ప్రాజెక్టు కోసం చిట్యాల మండలంలో సుంకెనపల్లి, వెలిమినేడు, గుండ్రాంపల్లి, పెద్ద కాపర్తి గ్రామాల్లో 101.29 ఎకరాల భూమిని సేకరించనున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా మండలంలో 27,700ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇది కేవలం పర్యావరణం పై ప్రజాభిప్రాయసేకరణ మాత్రమే.

- జేసీ నారాయణ రెడ్డి

గోదావరి జలాల సద్వినియోగం



ప్రతి ఏటా సముద్రంలో కలిసే గోదావరి జలాలు కాళేశ్వరం ప్రాజెక్టుతో సద్వినియోగం అవుతాయి. ఈ ప్రాజెక్టుతో 18లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కానుంది. 2013 భూ సేకరణ చట్టం కంటే మెరుగైన పరిహారం రైతులకు అందజేస్తాం.

- గుత్తా సుఖేందర్‌రెడ్డి , ఎంపీ

చిట్యాల ప్రాంత ప్రజలు అదృష్టవంతులు



కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయ్యితే ఈ ప్రాంత ప్రజలు అదృష్టవంతులు. ప్రస్తుతం కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతంలో కాలువలు పూర్తయ్యితే రైతులకు ఆదాయం కూడ పెరుగుతుంది.

- భాస్కర్ రావు, ఎమ్మెల్యే

పర్యావరణానికి మేలు కలుగుతుంది



కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల చిట్యాల మండలంలో పర్యావరణానికి మేలే తప్పా హాని జరగదు చిన్నచిన్న కారణాలను సాకుగా చూపి ఎవరు ప్రాజెక్టును అడ్డుకోవద్దు.

- గుత్తా జితేందర్‌రెడ్డి, మదర్‌డైరీ చైర్మన్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మాంద్ర: అప్పుల బాధకు తోడు అనారోగ్యంతో మానసిక వేదనకు గురైన రైతు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నార్కట్‌పల్లి మండలంలోని మాంద్రలో బుధవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి బంధువుల తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన కొనిరెడ్డి లక్ష్మారెడ్డి (43) తనకున్న 7ఎకరాల్లో, 4ఎకరాల్లో పత్తిసాగు, మిగతా మూడెకరాల్లో వరిపంటను సాగుచేస్తున్నాడు. సాగుకోసం చేసిన అప్పులు రూ.3లక్షలు చేశాడు. ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితుల్లో పంట చేతికోస్తుందో రాదో అన్న దిగులు, దీనికి తోడు గత కొంత కాలంగా అనారోగ్యం వేధిస్తుండటంతో త్రీవ మనస్థాపానికి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య వనజ కుమార్తె శ్రావ్య, కుమారుడు భరత్‌లు ఉన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

దామరచర్ల : మండలంలోని వాడపల్లి వంతెన వద్ద నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాశ్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అపశృతులు జరుగకుండా చేపట్టాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ప్రతి యేటా నిమజ్జనానికి తరలివచ్చే విగ్రహాల సంఖ్యను అడిగితెలుసుకొన్నారు. నిమజ్జన ప్రాంతానికి ఎక్కువ మందిని అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వారివెంట డీఎస్పీ రాంగోపాల్‌రావు, ఆర్ఐ సైదులు, ఎస్ఐ రామన్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


వాడపల్లి వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

పశువుల తరలింపును అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

కేతేపల్లి: బక్రీద్ సందర్భంగా 65వ నెంబరు జాతీయ రహదారి మీదుగా వాహనాల్లో పశువుల అక్రమ తరలింపును అరికట్టేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ గ్రామ శివారులో గల టోల్ ప్లాజా వద్ద పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. రహదారి మీదుగా వెళ్లే అక్రమ వాహనాలు, రోడ్డు ప్రమాదానికి కారణమై తప్పించుకు వెళుతున్న వాహనాలను సత్వరం అదుపులోకి తీసుకునేందుకు పికెట్‌లోని సిబ్బందికి వైర్‌లెస్ సెట్‌ను అందుబాటులో ఉంచారు. ఈ పికెట్‌లో 24/7పోలీసు సిబ్బంది మకాం ఉంటారని తెలిపారు. దీంతో పశువుల రవాణాతో పాటు అక్రమ ఇసుక, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టే వీలుంది. పోలీసు సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటుండడంతో జాతీయ రహదారిపై చోటుచేసుకునే అక్రమ దందాలు, దారిదోపిడీలకు బ్రేక్ పడనుంది.


కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

లేగదూడలను తరలిస్తున్న వాహనం సీజ్

నార్కట్‌పల్లి: లేగదూడలను అక్రమంగా కబేళాకు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కే.గోవర్ధన్ తెలిపారు. బుధవారం వాహనతనిఖీల్లో భాగంగా టీఎస్07 యూఈ- 3631 నెంబర్ బోలేరోలో 15లేగదూడెలను హైదరాబాద్ నుంచి శ్రీకాకుళంకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. డ్రైవర్ అనిల్‌కుమార్‌పై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అధికారుల పేరుతో బ్యాంకు వివరాల సేకరణ

● రూ. 24,698 డ్రా చేసిన సైబర్ నేరగాళ్లు

దామరచర్ల, ఆగస్టు 23: సైబర్ నేరగాళ్ల చేతిలో ఓ వ్యక్తి మోసపోయిన సంఘటన ఆలస్యంగా బుధవారం వెలుగుచూసింది. నల్లగొండ జిల్లా, దామరచర్ల మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో కోల్‌కతాకు చెందిన ఆకులరాయ్, శాంతిరాయ్ దంపతులు చేపలు పట్టుకొంటూ జీవనం సాగిస్తున్నారు. మిర్యాలగూడలోని యాక్సిస్ బ్యాంక్‌లో శాంతిరాయ్‌కి ఖాతాలో రూ.25వేల నగదు ఉన్నాయి. మంగళవారం భర్త ఆకులరాయ్‌కి 7547821237 నెంబర్ నుంచి ఫోన్ వచ్చింది. ఢిల్లీ నుంచి బ్యాంకు ఉన్నతాధికారిని మాట్లాడుతున్నాని మీ ఏటీఎం గడువు పూర్తయిందని రెన్యూవల్ చేయాలంటూ సీక్రెట్ నెంబర్‌తో సహా పూర్తి వివరాలను సైబర్‌నేరగాళ్లు సేకరించారు. కొద్దిసేపటి తర్వాత వారి ఖాతా నుంచి రూ. 9900, 9998, 2000, 2800ల చొప్పున మొత్తం రూ. 24698లను సైబర్ నేరగాళ్లు డ్రా చేశారు. బాధితుడి సెల్‌ఫోన్‌కి నగదు విత్‌డ్రా అయినట్లు మెస్సేజ్ రావటంతో బ్యాంకు అధికారులను సంప్రదించాడు. అనంతరం సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి బ్యాంకు అధికారుల సూచన మేరకు అడవిదేవులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

న్యాయం కోసం భర్త ఇంటి ఎదుట ధర్నా

కనగల్: న్యాయం చేయాలని కోరుతూ భర్త ఇంటి ఎదుట భార్య ధర్నా చేసింది. ఈ సంఘటన మండలంలోని జీ చెన్నారం గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల్లోకెళితే.. గ్రామానికి చెందిన పగిళ్ల సైదులుకు రెండేళ్ల క్రితం నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కృష్ణవేణితో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నం పదమూడు లక్షలకు గానూ మూడు లక్షలిచ్చి.. మిగతా పది లక్షలను అమ్మాయి పేరుమీద ఫిక్స్ చేశారు. అయితే గత 6 నెలల నుంచి భార్యభర్తల నడుమ కలహాలు మొదలవడంతో కృష్ణవేణి పుట్టింటికి వెళ్లింది. అనంతరం ఇరు కుటుంబాల వారు పెద్దమనుషుల సమక్షంలో వరకట్నం కింద అందజేసిన 3లక్షలను ఈ నెల 22న తిరగి ఇచ్చేలా సైదులుతో అగ్రిమెంటు రాసుకున్నారు. కాని ఈ నాలుగు నెలల కాలంలోనే సైదులు పగిడిమర్రికి చెందిన మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. డబ్బులను ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో చేసేది ఏమి లేక బాధితురాలు సూర్యపేటకు చెందిన మహాలక్ష్మి, జ్యోతి మహిళా సంఘాలను ఆశ్రయించింది. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకున్న సైదులుపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి
andhrajyothisnpur
@gmail.com
4 మునుగోడు
నల్లగొండ ● గురువారం 24 ఆగస్టు 2017
మునుగోడు | చండూరు | నాంపల్లి | మర్రిగూడ

ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నాంపల్లి : 2017-18 విద్యా సంవత్సరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ ఇంటర్ ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు సెప్టెంబర్ 4లోపు దరఖాస్తు చేసుకోవాలని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బోయపల్లి రాంశెట్టి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని కోరారు.

శిథిలావస్థలో యునానీ వైద్యశాల


శిథిలావస్తలో ఉన్న యునానీ వైద్యశాల భవనం

- ఫ్లోరోసిస్ బాధితులకు అందని వైద్యం
- అందుబాటులో ఉండని వైద్యుడు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

మర్రిగూడ: దేశంలోనే అత్యంత ఫ్లోరైడ్ ప్రాంతం. ఇక్కడ తాగునీరు పూర్తిగా ఫ్లోరిన్‌తో కూడుకొని ఉంటుంది. ఇలాంటి ఫ్లోరిన్ విషపు నీరు తాగి కాలు చేతులు వంకర్లు తిరిగి నడవలేని స్థితిలో ఉన్న బాధితులకు వైద్యసేవలందించేందుకు మండలంలోని శివన్నగూడలో యునానీ దవాఖానాను ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రిలో శివన్నగూడ, అంతంపేట, ఖుదాబక్షపల్లి, మయేటి చందాపురం, నామాపురం, ఇందుర్తి, రాంరెడ్డిపల్లి, సరంపేట, లెంకలపల్లి ప్రజలకు వైద్య సేవలందించాల్సి ఉంది. ఈ ఆసుపత్రిని నిర్మించి సుమారు 30సంవత్సరాలు కావస్తున్నా నేటివరకు ఏనాడు భవనానికి మరమ్మతులు చేపట్టలేదు. ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరినా అధికారులు, ప్రజాప్రతినిధులుఉ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవనానికి ఉన్న ఇటుకలు ఊడిపోతు నేడోరేపో కూలడానికి సిద్ధంగా ఉంది. దీంతో ఆసుపత్రికి వైద్యంకోసం రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మర్రిగూడ మండలం శివన్నగూడలో ప్రజలకు వైద్య సేవలందించేందుకు ఆసుపత్రి నిర్మించినప్పటి నుంచి ఈఆసుపత్రిలో ఒక్క వైద్యుడు మాత్రమే ఉన్నాడు. అతను కూడా నెలలో సగం రోజులు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతుంటాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు చూసినా ఈ ఆసుపత్రి మూసి ఉంటుందని ఫ్లోరోసిస్ బాదితులు వాపోతున్నారు. కనీసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, దీనితో వైద్యసేవలకు దూరం అయి పోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న ఆసుపత్రికి నూతన భవనాన్ని నిర్మించి, ప్రతిరోజు వైద్యులు అందుబాటులో ఉండి ఫ్లోరైడ్ బాధితులకు వైద్యసేవలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆసుపత్రి ఎప్పుడు మూసే ఉంటుంది



శివన్నగూడెంలో యునాని ఆసుపత్రి ఉన్నప్పటికీ ఇది ఎప్పుడూ మూసే ఉంటుంది. అస్పత్రికి వచ్చిన రోగులకు వైద్యం అందక నిరాశతో వెనుదిరిగి పోతున్నారు. దీనికి తోడు ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణం చేపట్టి వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలి.

– మునగాల వెంకట్‌రెడ్డి, శివన్నగూడ

ఇంటర్వ్యూ



రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నాం

భీంరాం అంబేద్కర్, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి : మండల వ్యాప్తంగా ఎన్ని రేషన్ దుకాణాలు ఉన్నాయి? సరుకుల పంపిణీని ఏవిధంగా ఉంది?

తహసీల్దార్ : మండల వ్యాప్తంగా 27 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వాటి ద్వారా సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయా?

తహసీల్దార్ : రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు జరుగుకుండా చర్యలు తీసుకుంటున్నాం. డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : రేషన్ దుకాణాల్లో ఏఏ సరుకులు పంపిణీ చేస్తున్నారు?

తహసీల్దార్ : రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు ప్రస్తుతం బియ్యం, చక్కర, కిరోసిన్‌లను పంపిణీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి:ఎన్నిరేషన్ కార్డులున్నాయి?

తహసీల్దార్ : మండలంలో 10,447 రేషన్ కార్డులున్నాయి.

– మర్రిగూడ

కల్తీ వ్యాపారస్తులపై కేసులు నమోదు చేయాలి

చండూరు : కల్తీ ఆహార పదార్థాలను నిరోధించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎ.హిమగిరి విమర్శించారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యాభై వేల జనాభాకు ఒక్క ఫుడ్ ఇన్స్‌పెక్టర్, లక్ష జనాభాకు ఒక ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌తో పాటు కార్యాలయం ఉండాలని, కాని వీటిని నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందన్నారు. జనాభా పెరిగినా అధికారులను పెంచకపోవడంతో కల్తీ వస్తువుల అమ్మకందారులపై దాడులు తగ్గాయన్నారు. జిల్లాలో కల్తీవస్తువుల అమ్మకాలు పెరిగాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకనైనా ప్రభభుత్వం స్పందించి కల్తీ నిరోదకశాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీచేసి, ఆహార పదార్థాలు కల్తీ కాకుండా చర్యలు తీసుకోవాలని, కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మాజీ ఉపసర్పంచ్ మృతి

మర్రిగూడ: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మేడిచందాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ లపంగి రాములు(70) అనారోగ్యంతో బుధ వారం మృతిచెందాడు. రాములుకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా రాములు మృతదేహాన్ని జడ్పీటీసీ మేథరి యాదయ్య, శివన్నగూడ వ్యవసాయ పరపతి సంఘం చైర్మెన్ మద్ది విఠల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ అభివృద్ధికి, గ్రామానికి ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. నివాళలర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నామాపురం, లెంకలపల్లి సర్పంచ్‌లు పాక నగేష్ యాదవ్, కంచుకట్ల సంపత్, జంగిలి రవి, అబ్బయ్య తదితరులున్నారు.

మండల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

చండూరు: గట్టుప్పలను మండలంగా ప్రకటించే విధంగా ఇటీవల టీఆర్ఎస్‌లో చేరిన ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన 317వ రోజు నిరసన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. మండలం ఇస్తామంటే టీఆర్ఎస్‌లో చేరిన వారు పార్టీలో చేరి సంవత్సరం కావస్తున్నా నేటికి మండలాన్ని ఎందుకు సాధించలేకపోయారని ఆయన ప్రశ్నించాడు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ కృష్ణ, బీపీఎల్ గౌడ్, శంకరయ్య, పరందములు, పెదగోని శంకర్, సీహెచ్ శ్రీను, శివ, గణేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మండల కేంద్రంలో జరిగిన నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

చండూరు : సీఎం సహాయనిధి పేదలకు వరమని, లబ్ధిదారులు దానిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దోనిపాముల గ్రామానికి చెందిన మానుకా అంజమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్యఖర్చులకు దరఖాస్తు చేసుకోగా సీఎం సహాయ నిధి నుంచి రూ.75వేలు మంజూరు కాగా ఆ చెక్కును బుధవారం ఎమ్మెల్యే తన నివాసంలో అందజేశారు. అదేవిధంగా నెర్మట గ్రామానికి చెందిన ఈరటి రమేష్‌కు 19 వేలు, బురుకల స్వామికి 12 వేలు మంజూరు కాగా ఆ చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు కోడి వెంకన్న, నెర్మట సర్పంచ్ నారపాక లింగమ్మ శంకరయ్య, చిలువేరు నరేష్, మానుకా అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధిని అందజేస్తున్న ఎమ్మెల్యే


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

నాంపల్లి: నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పస్నూరు సర్పంచ్ పోగుల వెంకట్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన వరికుప్పల లింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో శస్త్రచికిత్స జరిగింది. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లింగయ్యకు మంజూరైన రూ.60వేల చెక్కును సర్పంచ్ బుధవారం బాధితునికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలోని ఓవ్యక్తి అనారోగ్యం కుటుంబం మొత్తానికి భారం కాకూడదని సీఎం కేసీఆర్ పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. బాధితులకు సహాయం అందించేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జి.మాధవరెడ్డి, సల్వాది దేవయ్య, దండిగ సాలయ్య, ఎస్కే.నిరంజన్, రాపోతు సైదులు, వరికుప్పల వెంకటయ్య, రాపోతు మురళి, తోకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల అంత్యక్రియలు పూర్తి

చండూరు : కనగల్ మండలం కురంపల్లి గ్రామంలో మంగళవారం హత్యకు గురైన దాసరి ఆంజనేయులు, దాసరి అన్నమయ్యల అంత్యక్రియలు వారి స్వగ్రామం చండూరు మండలం నెర్మట గ్రామంలో ప్రశాంతంగా జరిగాయి. పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాలను నెర్మటకు తరలించారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులు ఇరువురి సోదరులకు దహనసంస్కారాలను నిర్వహించారు. అంత్యక్రియల సందర్భంగా గ్రామంలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రమేష్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

జనార్ధన్‌కు జాతీయ పురస్కారంపై హర్షం

నాంపల్లి: నాంపల్లి మండలం చిట్టంపహడ్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కె.జనార్ధన్ జాతీయ పురస్కారానికి ఎంపిక కావడంపై టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు హర్షం ప్రకటించారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్‌కు జాతీయ పురస్కారం లభించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పల్లేటి వెంకటయ్య, ఎస్.నారాయణ, శ్రీనివాస్, దీవంత, మణెమ్మ, విజయలక్ష్మి, అనిల్‌కుమార్, లలిత్‌మోహన్, రఘుపతి పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ





వీటీ కాలనీలో మట్టి విగ్రహాల పంపిణీ

నల్లగొండ కల్చరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో వీటీ కాలనీలోని పంచముఖాంజనేయ దేవాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, ఎదుళ్ల అంజిరెడ్డి, ఎంవీ గోనారెడ్డి, బండారు ప్రసాద్, రావుల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఊట్కూరి రాంరెడ్డి, సత్యనారాయణ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో....

పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత అనే నేపథ్యంలో నల్లగొండ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక క్లాక్‌టవర్ సెంటర్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి, సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 2 వేల మట్టి వినాయకుడి విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, బొజ్జ నాగరాజు, నాయకులు గుండెబోయిన మల్లయ్య యాదవ్, కొలనుపాక రవికుమార్, అభిలాష్, నారబోయిన చంద్రమోహన్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్లాక్‌టవర్‌లో విగ్రహాలు పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

మట్టి గణేషులకు జైజై....



మట్టి విగ్రహాలను తయారుచేస్తున్న ఉపాధ్యాయురాలు మాలతి

కనగల్: మండలంలోని మార్తినేనిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ మాలతి తన విద్యా బోధనలో భాగంగా పిల్లలకు పర్యావరణ పాఠాలు చెప్పటమే కాదు వారు ఆచరించేలా చూస్తుంది. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి జరుగుతున్న హాని జరుగుతుందని విద్యార్థులకు వివరించి వారిలో చైతన్యం కలిగించారు. రసాయనాలతో తయారు చేసే విగ్రహాలను వాడబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మట్టి గణపతులను స్వయంగా తయారుచేసి పలువురు విద్యార్థులకు పంపిణీ చేశారు. అంతేకాక విద్యార్థులకు బొమ్మలను ఏవిధంగా తయారు చేసుకోవాలో కూడా నేర్పించారు. సదరు ఉపాధ్యాయురాలిని పాఠశాల హెచ్ఎం, తల్లిదండ్రులు ప్రశంసిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఆదిరెడ్డి

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

నల్లగొండ విద్య: ప్రస్తుత సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలని ట్రాఫిక్ సీఐ ఆదిరెడ్డి అన్నారు. యువత ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఎంజీయూ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ పక్‌వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్, ప్రిన్సిపాల్ నాగేందర్‌రెడ్డి, ఎంజీయూ పీఆర్‌వో కేవీ శశిధర్, డాక్టర్ శివరాం, లక్ష్మాల మధు, ప్రోగ్రాం అధికారులు నవీన్, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



● ప్రతిభకు పురస్కారం

నల్లగొండకు చెందిన ప్రజ్ఞాపురం నాగరాజు తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్టు పోటీల్లో ప్రతిభచాటాడు. కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్నాడు. నాగరాజు జనగామ జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ మధుసూదనాచారి మెమొంటో అందజేశారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎంపీపీ

నల్లగొండ స్పోర్ట్స్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని నల్లగొండ ఎంపీపీ దైద రజిత అన్నారు. ఎస్ఎఫ్ నల్లగొండ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక డైట్ పాఠశాల మైదానంలో నిర్వహించిన బాలుర కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ ఉంటుందన్నారు. ఆసక్తి గల క్రీడల్లో తర్ఫీదు పొంది రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని సూచించారు. అనంతరం జరిగిన మండల స్థాయి పోటీలకు వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విజేతలకు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఎంఈవో నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో టోర్నమెంట్ ఆర్గనైజర్ విమల, హెడ్‌మాస్టర్ నిర్మల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, బొమ్మపాల గిరిబాబు, అలీం, కవిత, సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలో పాల్గొన్న విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రజిత

బోపాల్ జీవవైవిధ్య సదస్సులో పర్వతగిరి వాసి

కనగల్: మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని బోపాల్‌లో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్ర బయోసిస్ ఆధ్వర్యంలో జరిగే జీవ వైవిధ్య యాజమాన్య మొక్కల పెంపకం అవగాహన సదస్సుకు మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన బొమ్మగోని వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకన్న సదస్సు నుంచి ఆంధ్రజ్యోతితో ఫోన్‌లో మాట్లాడారు. దెబ్బతింటున్న పర్యావరణం వల్ల ఎదురయ్యే అనర్థాలపై సదస్సులో చర్చ కొనసాగిందన్నారు. గ్రామస్థాయిలో సర్పంచులు, బయోడైవర్సీ కమిటీలు జీవవైవిధ్యం కాపాడుకునేందుకు తగు రీతిలో మొక్కలు నాటాలని సదస్సులో సూచించారని వివరించారు. ప్రజలను ఏ విధంగా చైతన్యవంతులను చేయాలో తెలిపారని పేర్కొన్నారు.



సదస్సుకు వెళ్లిన వారితో శ్రీనివాస్ (వృత్తంలో)

జనవాక్యం...



దరఖాస్తుల గడువు పెంచాలి

● సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ మధు

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకునే గడువును పెంచాలి. గడువు సమయం తక్కువగా ఇవ్వటం వల్ల చాలామంది యువత దరఖాస్తులకు అవసరమైన కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు పొందలేకపోయారు. దాంతో అర్హులైన యువత రుణాలు పొందే పరిస్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం మరోసారి పునరాలోచించి గడువు సమయాన్ని పెంచి నిరుపేద యువతను ఆదుకోవాలి.

● రామగిరి

నీటి సమాచారం

ఉదయం: హైదరాబాద్ రోడ్, సూర్యనగర్ కాలనీ, ఎస్ఎల్ఎస్ కాలనీ, విద్యుత్‌కాలనీ, వీటీకాలనీ, ఎన్టీఆర్ కాలనీ, మాన్యంచల్క, హైదర్‌ఖాన్‌గూడ, ఆనంద్ నగర్, మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రినగర్, కనకదుర్గ కాలనీ, నీలగిరి, రెడ్డి కాలనీ, రాక్‌హిల్స్ కాలనీ.

సాయంత్రం: రామగిరి, బోయవాడ, విద్యుత్ నగర్, ఆండాళ్‌వీధి, శ్రీనివాస కాలనీ, గొల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాంనగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్ బాగ్, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 40, సొరకాయ 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 40, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 25.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

నటరాజ్- జయ జానకి నాయక
తిరుమల- ఫిదా
వెంకటేశ్వర- లై
పీవీఎన్- నేనే రాజు నేనే మంత్రి

(రామగిరి)

'భగీరథ' ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

హాలియా: మిషన్ భగీరథ పనుల్లో భాగంగా అనుముల మండ లం ఇబ్రహీంపేట గ్రామంలో ఎంపీపీ అల్లి నాగమణిపెద్ది రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి వాటర్ ట్యాంకుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపడుతూ ఇంటింటికీ మంచినీటిని అందించాలనే లక్ష్యంతో పని చేస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రుద్రాక్షి స్వప్న మమేష్, ఎంపీటీసీ నల్లబోతు సైదమ్మవెంకటయ్య, అల్లిపెద్దిరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ధర్నాను జయప్రదం చేయాలి

నిడమనూరు: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకుడు నలపరాజు వెంకన్న కోరారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మడం జడ్పీ హైస్కూల్‌లో పెన్షన్ విద్రోహ దినం పోస్టర్లను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ధర్నాలోఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బొమ్ము ఉపెందర్, ప్రధాన కార్యదర్శి సపావత్ వెంకట్‌కుమార్, డీటీఎఫ్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకన్న, అశ్వినికుమార్, జామ్లా, రవి, శ్రీధర్, శాంతకుమారి, మునీశ్వరి, మట్టమ్మ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు విద్యార్థుల వినతి

త్రిపురారం: మండలంలోని బాబుసాయిపేట గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు అదనపు గదులు కేటాయించాలని విద్యార్థులు కలెక్టర్ ఉప్పల్‌కు, ఎంపీ సుఖేందర్‌రెడ్డికి బుధవారం విన్నవించారు. సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు.

రాంనారాయణ మెమోరియల్ సొసైటీ ప్రారంభం



రాంనారాయణ మెమారియల్ సొసైటీని ప్రారంభిస్తున్న దృశ్యం

త్రిపురారం: మండలంలోని దుగ్గేపల్లి మాజీ సర్పంచ్ మండల సీనియర్ నాయకులు దూళిపాల రాంనారాయణ స్మారకార్థం మెమోరియల్ సొసైటీని ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షులుగా దూళిపాల రాంచంద్రయ్య, అధ్యక్షుడిగా పులిజాల విష్ణుకుమార్, ఉపాధ్యక్షుడిగా బచ్చలకూరి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా అక్కి సురేష్, కార్యదర్శిగా పులిజాల జ్యోతి, కోశాధికారిగా అవినాష్, కార్యవర్గ సభ్యులుగా పరిక సైదయ్య, శంకర్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ ధనలక్ష్మి సర్పంచ్ బుసిరెడ్డి అంజమ్మ, రమేష్, పాఠశాల చైర్మన్ బైర బోయిన వీరయ్య, సింగా శంకర్, ఉపాధ్యాయులు జానకిరాం యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాసరెడ్డి, పోలగాని వెంకటయ్య, దేవగిరి లింగయ్య, సంతోష్ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా మహేష్‌చారి

మిర్యాలగూడ అర్బన్: పట్టణ బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా మహేష్‌చారిని నియమిస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడి మహేష్‌చారి గత నాలుగేండ్లుగా బీసీ విద్యార్థి సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్నారు. మహేష్‌చారి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కాకునూరి రామకృష్ణగౌడ్, బ్రహ్మంగౌడ్, నాగరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్లబ్‌లు

- పుష్కరాల సందర్భంగా రూ.80 లక్షలతో మరమ్మతులు
- అందుబాటులోకి తీసుకురావాలంటున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



హిల్‌కాలనీలో నిరూపయోగంగా ఉన్న క్లబ్

నాగార్జునసాగర్: సాగర్ డ్యాం నిర్మాణ సమయంలో హిల్‌కాలనీ, ఫైలాన్ కాలనీలల్లో ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఆటలు ఆడుకోవడానికి, సరదాగా గడపడానికి క్లబ్‌లు ఏర్పాటు చేశారు. హిల్ కాలనీలో నాగార్జునసాగర్ క్లబ్,రంగనాథ ఆడిటోరియం, ఫైలాన్ కాలనీలో కృష్ణ రిక్రియేషన్ క్లబ్‌లు ఏర్పా టు చేశారు. డ్యాం నిర్మాణ సమయం నుండి సుమా రు 40 సంవత్సరాల పాటు క్లబ్‌ల నిర్వహణను డ్యాం అధికారులు చూశారు. కానీ 20 సంవత్సరాలుగా క్లబ్‌ల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అవి శిథిలావస్థకు చేరాయి. గత ఏడాది పుష్కరాల సందర్భంగా రూ.80 లక్షల వ్యయంతో రెండు క్లబ్‌లను, హిల్‌కాలనీ బస్టాం డ్ అవరణలో ఉన్న రంగనాథ ఆడిటోరియానికి మరమ్మతులు నిర్వహించారు. అంత వ్యయంతో మరమ్మతులు నిర్వహించినప్పటికీ పుష్కరాల సమయంలో వాటిని ఉపయోగించలేదు. దీంతో ఏడాది కాలంగా క్లబ్‌లు, ఆడిటోరియంలు నిరుపయోగంగా ఉన్నాయి. గతంలో హిల్‌కాలనీలో ఉన్న సాగర్ క్లబ్‌లో యువకులకు జిమ్ సౌకర్యం కూడా ఉండేది. అంతే కాకుండా ఉద్యోగులు స్విమ్మింగ్ పూల్, షటిల్, క్యారమ్స్, చెస్ వంటి ఆటలు ఆడుకోవడానికి అన్ని రకాల సౌకర్యాలు ఉండేవి. దీంతో నాడు ఉద్యోగులు అందరు సాయం త్రం వేళల్లో క్లబ్ వద్దకు చేరుకుని సరదాగా ఆడుకునేవారు. యువకులు ఉదయం జిమ్‌కు వెళ్లి వ్యాయా మం చేసుకునే వెసులుబాటు ఉండేది. కానీ కొంత కాలంగా క్లబ్‌లు ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలకల నిరుపయెగంగా మారాయి. దీంతో లక్షలాది రూపాయల ప్రజా ధనం వృధా అయ్యిందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ప్రస్తుతం అన్ని రకాల మరమ్మతులు నిర్వహించిన ఈ క్లబ్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు, ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపు, యువకులకు వ్యాయామ సౌకర్యాలు కల్పించిన వారవుతారని పలువురు అంటున్నారు.

క్లబ్‌లను అందుబాటులోకి తీసుకరావాలి



సాగర్ హిల్‌కాలనీ, ఫైలాన్ కాలనీలల్లో ఉన్న ప్రభు త్వ క్లబ్‌లను ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలి. క్లబ్‌లు అందుబాటులోకి తీసుకరావడం వల్ల స్థానికులకు, ఉద్యోగులకు సెలవు దినాల్లో, సాయంత్రం వేళల్లో ఆటవిడుపు కోసం, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సరదాగా కాలక్షేపం చేయడానికి ఉపయోగకరంగా ఉంటాయి.

-సురేష్, హిల్‌కాలనీ, స్థానికుడు

యువకులకు సౌకర్యవంతంగా ఉంటుంది



సాగర్‌లో ఉన్న రెండు క్లబ్‌లను అందుబాటులోకి తీసుకరావటం వల్ల యువకులు జిమ్ చేసుకోవడానికి సౌకర్యవంతంగా ఉంటుంది. అంతే కాకుండా యువకులు, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో, సెలవుదినాల్లో యువకులు సరదాగా గడపటానికి వీలుకలుగుతుంది.

-గోన యాదగిరి; ఫైలాన్‌కాలనీ

ఈ నిర్లక్ష్యానికి కారకులెవరు?



నాగార్జునసాగర్: సాగర్ కాలనీలకు తాగునీటి అందించే పైపులకు ఏర్పాటు చేసిన గేట్ వాల్స్ ద్వారా బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సబ్‌స్టేషన్ సమీపంలో ప్రతి రోజు శుద్ధ జాలాలు వృధా అవుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఈ నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'జిల్లా సదస్సును విజయవంతం చేయాలి'

హాలియా: ఈ నెల 28న నల్లగొండలో నిర్వహించే సమాచార హక్కు వికాస సమితి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కూరాకుల రవియాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సదస్సు గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 అనేది అవినీతిపై బ్రహ్మాస్త్రం అని, సమాచారం హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 28న జరిగే సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నరేష్‌నాయక్, నాగిరెడ్డి, వేణు, వికాస్, మోహన్‌రాజు, వెంకట్, మహేష్, హేమంత్, నగేష్, కృష్ణ, నరసింహా, వెంకన్న పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : జడ్పీటీసీ



క్రీడలను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ రవికుమార్

గుర్రంపోడ్: చదువులతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని జడ్పీటీసీ రవికుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీసలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే క్రీడల్లో విశేషంగా రాణించే సత్తా ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల క్రీడలకు అధిక ప్రాదాన్యం ఇస్తుందని వివరించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రదానోపాధ్యాయురాలు పద్మ, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సీతారామ రాజు, పీఈటీలు నాగయ్య, ఎల్లయ్య, గఫార్, పీఆర్టీయూ మండల కార్యదర్శి నక్క యుగేందర్ పాల్గొన్నారు.

యూనిఫాంల పంపిణీ

పెద్దవూర: మండలంలోని పులిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామసర్పంచ్ రమావత్ తమ్మా, బిచ్చానాయక్ స్పోర్ట్స్ దుస్తువులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్.తమ్మా మాట్లాడుతూ దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగంచేసుకుని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. సుమారు రూ.10వేల విలువచేసే క్రీడా దుస్తులను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చామల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జార్జ్, ఉపాధ్యాయులున్నారు.

వ్యక్తి అదృశ్యం

పెద్దవూర: మండలంలోని పోతునూరు గ్రామంలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాసాల రఘువర్ధన్ రావు కొంత కాలంగా మానసికంగా ఇబ్బంది పడుతూ ఈ నెల 16న ఇంటి నుంచి వెళ్లాడు. ఇప్పటి వరకు ఇంటికి రాకపోగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అల్లుడు జి.శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినట్లైతే 9440795641కు పోన్ చేయాలని ఎస్ఐ కె.శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
ఆగస్టు 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: నేనే రాజు నేనే మంత్రి

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5 దేవరకొండ
నల్లగొండ ● గురువారం 24 ఆగస్టు 2017 * *

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ చైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082	నగర పంచాయతీ వైస్‌చెర్మన్	జాన్‌యాదవ్	9440113830
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755	దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329	దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
నగరపంచాయతీ చైర్మన్	మంజ్యానాయక్	9618455166	జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహ	9440335121

రైతుబజార్ లేక ఇబ్బందులు



రోడ్లపైనే కూరగాయల విక్రయాలు జరుపుతున్న వ్యాపారులు

- ●స్థల సేకరణలో అధికారుల జాప్యం
- ●రహదారులకు ఇరువైపుల విక్రయాలు
- ●ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

దేవరకొండ టౌన్ : దేవరకొండకు రైతుబజార్ మంజూరైనప్పటికి స్థల సేకరణలో అధికారులు జాప్యం చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో రైతుబజార్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదు. రైతులు రైతుబజార్ లేకపోవడంతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరరాక దళారులు చెప్పిన రేటుకే విక్రయించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు ప్రైవేట్ మార్కెట్‌లో కూరగాయల విక్రయాలు చేపడుతున్నారు. చాలామంది రహదారికి ఇరువైపుల కూరగాయల విక్రయిస్తున్నారు. దేవరకొండ నగరపంచాయతీ పరిధిలో కూరగాయాల మార్కెట్‌కు స్థలంలేకపోవడం, రైతు మార్కెట్ ఏర్పాటు చేయకపోవడంతో ఇటు వినియోగదారులు, రైతులు నష్టపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరు బావుల వద్ద సాగుచేసిన కూరగాయాలను రైతులు దేవరకొండ మార్కెట్‌కు తరలిస్తున్నారు. మార్కెట్‌లో రైతుబజార్ లేకపోవడంతో వ్యాపారులు చెప్పిన ధరకే విధిలేని పరిస్థితుల్లో రైతులు అమ్ముకుంటున్నారు. దీంతో గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోతున్నామని వారు వాపోతున్నారు. ఇప్పటికయిన అధికారులు స్పందించి వెంటనే స్థల సేకరణ త్వరితతగిన జరిపి రైతుబజార్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రైతుబజార్‌ను ఏర్పాటు చేయాలి



దేవరకొండ పట్టణంలో రైతుబజార్‌ను ఏర్పాటు చేయాలి. మార్కెట్ సౌకర్యం లేక దుకాణాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు మద్దతు ధర అందడంలేదు. కూరగాయల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండడంలేదు. ప్రతి రెవెన్యూ డివిజన్‌లో రైతుబజార్ ఉంది. దేవరకొండ పట్టణంలో ఇంతవరకు ఏర్పాటు చేయలేదు.

- మహేష్, పట్టణవాసి

కూరగాయల ధరలు అదుపులో ఉంచాలి



అధికారుల స్థల సేకరణలో జాప్యంతో రైతుబజార్ ఏర్పాటులో ఆలస్యం జరుగుతుంది. కూరగాయల ధరలను అదుపులో ఉంచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. దళారులు రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసి మార్కెట్‌లో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. రైతుబజార్‌ను ఏర్పాటు చేసి ధరలు అదుపులోకి తీసుకురావాలి.

- ముత్యాలు, పట్టణవాసి

ఇంటర్వ్యూ



నవరాత్రి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

శంకర్‌రెడ్డి, ఎస్ఐ

ఆంధ్రజ్యోతి : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి నిబంధనలు పాటించాలి.

ఎస్ఐ : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలి. పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలి.

ఆంధ్రజ్యోతి : మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటున్నారా?

ఎస్ఐ : డ్రంకన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతున్నాం.

ఆంధ్రజ్యోతి : రాత్రివేళ సమయంలో ఎలాంటి నిఘా ఏర్పాటు చేస్తున్నారు?

ఎస్ఐ : రాత్రివేళల్లో కాలనీల్లో పెట్రోలింగ్, డ్యూటీలు ఏర్పాటు చేస్తున్నాం. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

- కొండమల్లేపల్లి

కొండాపురం ఎస్ఎంసీ చైర్మన్‌గా శంకరయాచారి

చండూరు: కొండాపురం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా బొడ్డోజు శంకరయాచారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన గ్రామసర్పంచ్ గాదె పుష్పమ్మ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - నేనేరాజు నేనే మంత్రి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 17వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో గురువారం గ్యాస్ సరఫరా చేస్తారు.

ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సమర్ధంగా నిర్వహించాలి

స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి

చింతపల్లి : ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి, జిల్లా అధికారిణి బీపీ పుష్పలత అన్నారు. బుధవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చింతపల్లిలో ఆరోగ్యలక్ష్మి పథకం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అంగన్‌వాడీలు అందజేయాలన్నారు. గర్భిణులు, వలంటీర్లు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సిబ్బంది మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.



ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లకు బహుమతులు అందజేస్తున్న శరణ్యారెడ్డి, పుష్పలత



బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో లావణ్యకుమారి, సూపర్‌వైజర్లు దేప వెంకటమ్మ, యాదమ్మ, జ్ఞానేశ్వరి, మంజుల, తులసి, సత్తెమ్మ, శశికళ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సమాచార హక్కు మహాసభను జయప్రదం చేయాలి

చింతపల్లి : నల్లగొండ జిల్లాకేంద్రంలో ఈనెల 28న నిర్వహించనున్న సమాచార హక్కు వికాస సమితి మహాసభను జయప్రదం చేయాలని సమితి దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు ఉప్పల శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద మహాసభ పోస్టర్‌ను డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభకు కార్యకర్తలు, సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి నాయకులు ఎ.ఆంజనేయులు, బి.మహేష్, ఎస్.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

చింతపల్లి : మండల ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ఉచితంగా మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్య వైశ్యసంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం యూత్ అధ్యక్షుడు కె.వినోద్, జె.వినయ్‌కుమార్, భరత్, కిరణ్, జెల్లా యాదగిరి, సముద్రాల నగేష్, సిహెచ్ రవిప్రసాద్, ఉప్పల మోహన్, వందనపు ఆంజనేయులు, రాము, కిశోర్, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం



హైదరాబాద్‌లో బుధవారం ఆర్‌టీసీ కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డు అందుకుంటున్న దేవరకొండ డిపో సిబ్బంది

సమాచారం

టీఆర్ఎస్వీ కమిటీలు

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని పలు డిగ్రీ కళాశాలల్లో టీఆర్ఎస్వీ కమిటీలను నియమించారు. బుధవారం సంఘం జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్, రాష్ట్ర కార్యదర్శి కట్టా శ్రీను, నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దగోని వెంకన్నల ఆధ్వర్యంలో నీలగిరి, కాకతీయ డిగ్రీ కళాశాలల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు తమకు తామే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వాలు తీసుకోవడం సంతోషకరమన్నారు. అదే స్ఫూర్తితో కమిటీల సూచనల మేరకు పనిచేసి విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్‌కుమార్, జంపాల నరేష్, పెరిక దివాకర్, పోలె శివాజీ, ఉదరి శ్రీకాంత్, పోతెపాక నవీన్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

ఎంజీయూ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా కరుణాకర్


కరుణాకర్

నల్లగొండ విద్య: మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా మామిడి కరుణాకర్‌ను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొమిరె స్వామి నియామక ఉత్తర్వులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కరుణాకర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎంఎస్ఎఫ్ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

జాక్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

నల్లగొండ విద్య: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జాక్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టే దశలవారీ ఆందోళన, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని జాక్టో సంఘం నాయకులు ఒంటెద్దు భిక్షం రెడ్డి, కె.వీరరాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో జరిగిన జాక్టో ఆవిర్భావ సమావేశంలో వారు మాట్లాడారు. 27న నిరసన ర్యాలీ, 28న డీఈవో కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ, సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు కోసం సామూహిక సెలవులు పెట్టే కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శంకర్, ఎండి అలీం, కంకణాల లింగారెడ్డి, భీమయ్య, బుచ్చిరాములు, ప్రభాకర్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

తిప్పర్తి: మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న కిన్నెర సూరమ్మ మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ మోష రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

తిప్పర్తి: జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్‌లో ఈనెల 28న తేదీన జరిగే సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర ప్రథమ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ సమితి నాయకుడు పేరపాక లింగస్వామి కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాయి శ్రీరాములు, పేరపాక రాజరత్నం, కొత్తపల్లి సైదులు, వెంకట్‌రెడ్డి, శేఖర్, జగన్ పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి

● మునిసిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రాజేందర్‌కుమార్

రామగిరి: బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలని మునిసిపల్ కమిషనర్ గాడిపల్లి రాజేందర్‌కుమార్ ఉద్యోగులకు సూచించారు. జిల్లా కేంద్రానికి గురువారం మునిసిపల్ డీఎంఏ టీకే శ్రీదేవి రానున్న నేపథ్యంలో బుధవారం ఆయన కార్యాలయంలోని ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మిగిలిపోయిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని, ప్రాపర్టీ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్ వంటివి ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు.

పట్టణంలో ఉన్న ఫ్లెక్సీలను తీసివేయించాలని అధికారులకు, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాములు, ఏసీపీ ప్రసాదరావు, ఎస్ఐలు చింత వేణు, శ్రీనివాస్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

నెట్‌వర్క్ సమస్యతో ఎల్ఆర్ఎస్ ఫైల్స్ పెండింగ్

● కమిషనర్ రాజేందర్ కుమార్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రామగిరి: నల్లగొండ మునిసిపాలిటీలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన ఫైల్స్ నెట్‌వర్క్ సమస్య ఉన్న కారణంగా కొద్దికాలంగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమేనని, నల్లగొండ మునిసిపల్ కమిషనర్ గాడిపల్లి రాజేందర్‌కుమార్ తెలిపారు. మునిసిపాలిటీలోని పట్టణ ప్రణాళిక విభాగంలో ఫైల్స్ పెండింగ్‌లో ఉంటుండటంతో 'పైసల్ కొట్టు అనుమతి పట్టు' అనే శీర్షికతో బుధవారం 'ఆంధ్రజ్యోతి' మినీలో వచ్చిన కథనానికి మునిసిపల్ కమిషనర్ స్పందించారు. గతంలో ఉన్న అధికారులు ఫైల్స్ పెండింగ్‌లో పెట్టారని, తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల ఫైళ్లన్నీ క్లియర్ చేశానని అన్నారు. అయితే ఈ లోపే ఆన్‌లైన్ నెట్‌వర్క్ సమస్య ఏర్పడటంతో జూన్ నెల నుంచి ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. అదే విధంగా పైసలిస్తేనే పని అవుతుందన్న విషయంలో మాత్రం వాస్తవం లేదన్నారు.

విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలి


మృతదేహంతో రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్థులు

తిప్పర్తి: మండలంలోని గంగన్నపాలెం గ్రామంలో విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందిన తవిటి జానయ్య కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అద్దంకి రహదారిపై మృతదేహంతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ సమస్య వల్ల ఇళ్లకు విద్యుత్ షాక్ వస్తుందని, దాంతో గ్రామంలో చాలామందికి విద్యుదాఘాతమై గాయాలైనట్లు తెలిపారు. సమస్యను విద్యుత్ హెల్పర్, లైన్‌మెన్, ఏఈల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిప్పర్తి పోలీసులు పోస్టుమార్టం చేసిన తర్వాత మాట్లాడుకోమని చెప్పడంతో అక్కడ నుంచి నల్లగొండకు వచ్చారు. జిల్లా కేంద్రాస్పత్రి వద్ద గ్రామస్థులు, నాయకులు, విద్యుత్ అధికారులు చర్చించి ప్రభుత్వం నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని, తమవంతుగా ఆర్థిక సాకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబ సభ్యులను టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ పరామర్శించి మంత్రి, సీఎండీతో మాట్లాడారు. నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు : చాడ


మొక్క నాటి నీరు పోస్తున్న కిషన్‌రెడ్డి

నల్లగొండ అర్బన్: తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవటమే ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండ మండలం ఎం.దుప్పలపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తుంటే కుట్రలు, కుయుక్తులు పన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల వల్ల భవిష్యత్‌లో రాజకీయ ఉనికిని కోల్పోతామనే భయంతో టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎన్ని కేసులు వేసినా నిర్మాణాన్ని అడ్డుకోలేరన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. మూడోవిడత హరితహారం కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లలితారవీందర్, ముత్యాల శంకర్‌రెడ్డి, కోమటిరెడ్డి శంకర్‌రెడ్డి, ఉప్పరి నరసింహ, వెంకన్న యాదవ్, వెంకన్న, వెంకటాద్రి, శ్రవణ్, మల్లేష్, శేఖర్, రాములు, సంతోష్ పాల్గొన్నారు.


కలెక్టర్‌ను సన్మానిస్తున్న ట్రస్మా నాయకులు

కలెక్టర్‌కు 'ట్రస్మా' ఘనసన్మానం

నల్లగొండ విద్య: ఆరోగ్యలక్ష్మి పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, మెరుగైన సేవలందిస్తున్న కలెక్టర్‌ను ట్రస్మా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న కలెక్టర్‌ను వారు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, నాయకులు రఘు సురేష్, గంట్ల అనంతరెడ్డి, ముక్కాముల నర్సింహ, యానాల ప్రభాకర్‌రెడ్డి, కోడి శ్రీనివాసులు, అజీజ్ పాష, బంగారు భాస్కర్, కరుణాకర్‌రెడ్డి, జీవీరావు, పీడీ కుమార్, గిరిధర్, బిక్షం, అశోక్, అనుదీప్, విష్ణు పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న అద్దంకి దయాకర్

ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న జిల్లా నేతలు

నల్లగొండ టౌన్: దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బుధవారం చేపట్టిన ధర్నాలో జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ దేశంలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. దళితులను చిన్నచూపు చూస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నేరెళ్ల బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ధర్నాలో మాలమహానాడు రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి కోడి సైదులు, నల్లబెల్లి సంజీవరెడ్డి, భోగరి విజయ్‌కుమార్, గోలి ప్రభాకర్, కశిమల్ల అనిల్, నూనె రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

కనగల్: మండలంలోని శాబ్దులాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో నల్లగొండ లయన్స్ క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాసర్ల వెంకట్‌రెడ్డి తన తండ్రి అనంతరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు, టైలు, బెల్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లుపల్లి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు తనవంతు సాయంగా వెంకట్‌రెడ్డి నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ తరపున పాఠశాలకు ఐదు బెంచీలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రఫతాలీని, న్యాయవాది కేసాని వెంకట్‌రెడ్డి, క్లబ్ ప్రతినిధులు అంజిరెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

కనగల్: దివంగత ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 19వ వర్ధంతిని పురస్కరించుకుని చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో ఈ నెల 28న నిర్వహించే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జినుకుంట్ల సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఆధార్ తప్పనిసరి : ఎంవీఐ

మిర్యాలగూడ: రవాణాశాఖ కమిషన్ ఆదేశాల మేరకు ఇకనుంచి జరిగే వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఆధార్ వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని మిర్యాలగూడ ఎంవీఐ జనార్దన్‌రెడ్డి వాహనదారులకు సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో బినామీలను నియంత్రించేందుకు ప్రభుత్వం వాహనాల రిజిస్ట్రేషన్లకు ఆధార్ అనుసంధానం చేసిందన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ మార్పిడి, క్రయ, విక్రయాలకు వాహనదారులు తమ ఆధార్ వివరాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆధార్ వివరాలుంటేనే వాహనా రిజిస్ట్రేషన్లు, రిజిస్ట్రేషన్ల మార్పిడి తదితర కార్యకలాపాలను ఆధార్ వివరాలకు అనుగుణంగా చేపడతామని తెలిపారు.

ఇంటర్వ్యూ



మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

-ఏపీవో నంద్యాల శ్రీనివాసరెడ్డి

ఆంధ్రజ్యోతి: హరితహారంలో కింద మండలంలో ఎన్ని నర్సరీలున్నాయి..? వాటిల్లో ఎన్ని మొక్కల పెంపకం చేపడుతున్నారు?

ఏపీవో: మండలంలో ఉపాధి హామీలో భాగంగా ఒక నర్సరీ, అటవీశాఖ ఆధ్వర్యంలో మరో ఏడు నర్సరీలున్నాయి. వీటిలో సుమారు 8లక్షల మొక్కల పెంపకం చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు?

ఏపీవో: మండలంలోని ఒక్కొక్క గ్రామంలో 40వేల మొక్కల చొప్పున్న మండలంలో ఏడు లక్షల 60వేల మొక్కలను నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికి 2.55లక్షల మొక్కలు నాటారు.

ఆంధ్రజ్యోతి: మొక్కలు పెంపకానికి ఏమైనా ప్రోత్సాహకం అందిస్తున్నారా..?

ఏపీవో: ఇళ్లలో నాటిన మొక్కలకు తప్ప ఇతర ప్రదేశాల్లో నాటిన మొక్కలకు ఒక్కో మొక్కకు నెలకు రూ.5 చొప్పున్న గరిష్టంగా 600 మొక్కల వరకు రెండు సంవత్సరాల వరకు చెల్లిస్తాం.

●వేములపల్లి

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండ 40, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ14, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	జయ జానకి నాయక
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

గ్రామీణ రహదారులకు మోక్షం ఎప్పుడో?

- అధ్వానంగా గ్రామీణ రహదారులు
- ప్రమాదపు అంచున ప్రయాణం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

వేములపల్లి: మండలంలోని పలు గ్రామాల మధ్య రాకపోకలకు వేసిన గ్రామీణ రహదారులు దశాబ్దకాలంగా మరమ్మతులకు నోచుకోకుండా అధ్వాన స్థితిలోకి చేరుకున్నాయి. పలుపురు వాహన దారులు, రైతులు అధ్వానంగా మారిన ఈ మార్గాల ద్వారా ప్రయాణం చేసేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో మండలంలో పలు గ్రామాల మధ్యన వేసిన మెటల్ రోడ్లు మరమ్మతులకు నోచుకోకుండా కంకర తేలిన గుంతలతో, ఇరువైపుల చెట్లతో కూరుకొని పోవడంతో ప్రయాణం వ్యయప్రయాసలతో సాగుతోందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై పలు చోట్ల ఉన్న మలుపులు ప్రమాదకరంగా చె ట్లతో కూరుకునిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరగా వచ్చే వరకు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలు నిలయంగా మారాయి..ముఖ్యంగా సల్కూనూర్-మంగాపురం-తోపుచర్ల, ఎరుకలగుట్ట-కల్వలపాలెం, అమనగల్లు-బీరెల్లిగూడెం, మంగపురం-బొమ్మకల్, వేములపల్లి- తిమ్మారెడ్డిగూడెం-మొల్కపట్నం, ఎరుకలగుట్ట-పాములపహాడ్ తదితర గ్రామాల మధ్య వేసిన మెటల్ రోడ్లు కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులు చేయకపోవడంతో ఆయా గ్రామాల మధ్య బస్సులు సైతం నడవకపోవడంతో విద్యార్థులతో పాటు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహ దారుల వెంట నడిచి వెళ్లాలంటే మహిళలు, విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురై ప్రయాణాలు, తమ చదువులను సైతం వదుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు బీటీ రోడ్ల కొరకై మొర పెట్టుకునప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి గ్రామీణ రహదారులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి రోడ్లను అభివృద్ధి పరచాలని కోరుకుంటున్నారు.



కంకర తేలిన తోపుచర్ల-మంగాపురం- బొమ్మకల్ రోడ్డు



బురదమయంగా ఎరకలగట్ట-పాములపహాడ్ రహదారి

బీటీ రోడ్లను నిర్మించాలి



కొన్ని సంవత్సరాలుగా రోడ్లకు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో కంకర తేలి ఇబ్బందికరంగా తయారైంది. రోడ్ల వెంట చెట్లు పెరగడంతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయడం ద్వారా వాహనాలు దెబ్బతింటున్నాయి. విద్యార్థులు సైతం బస్సులు సరిగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారులన్నింటినీ బీటీ రోడ్లుగా చేసినట్ల యితే బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం ఉంటుంది.

-నాగేశ్వరాచారి, మంగపురం

రాష్ట్ర స్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్: సబ్ జూనియర్ జూడో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించి పట్టణానికి పేరు తేవాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. జిల్లా స్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో అండర్ 12 విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎస్‌పీఆర్ పాఠశాల విద్యార్థి ప్రణతిరెడ్డి, ప్రభుత్వ బకల్‌వాడి ఉన్నత పాఠశాల విద్యార్థులు అబ్జల్ బేగమ్, రమేష్‌నాయక్, సన్నినాథ్‌లను ఎమ్మెల్యే బుధవారం అభినందించారు. అనంతరం మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తే చదువు, క్రీడల్లోనూ రాణించవచ్చన్నారు. క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లలిత, కోచ్ శ్రీధర్, షోయబ్ పాల్గొన్నారు.



క్రీడాకారులతో ఎమ్మెల్యే భాస్కర్‌రావు

ఇంటింటి సర్వేకు రైతులు సహకరించాలి : తహసీల్దార్



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

వేములపల్లి: సమగ్ర భూసర్వేలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి సర్వేకు రైతులు తమ పట్టాదారి పాసుపుస్తకాల్లోని వివరాలను అందిస్తూ సహకరించాలని తహసీల్దార్ దేశ్యానాయక్ కోరారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రికార్డులోని భూవివరాలకు రైతుల వద్ద ఉన్న పాస్‌పుస్తకాలలోని వివరాల మధ్య వ్యత్యాసాలను లేకుండా సమగ్రంగా రికార్డులను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల చివరి నాటికి సర్వేను పూర్తి చేసి కొత్త పహాణీల్లో వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, వీఆర్‌వోలు లచ్చయ్య, శ్యామ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాలో వసతులు కల్పించాలి

దామరచర్ల: అడవిదేవులపల్లి మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో వసతులు కల్పించాలని కోరుతూ మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీపీ కూరాకుల మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో వసతులు లేనికారణంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

సామూహిక సెలవులకోసం వినతి

దామరచర్ల: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్‌ను కొనసాగించాలని చేపట్టిన నిరసనలో భాగంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు మంజూరు చేయాలని బుధవారం ఎంపీడీవో ఉమాదేవికి రెవెన్యూ, పంచాయతీ అధికారులు వినతిపత్రం అందజేశారు. కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తక్షణమే పాత విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో సంఘం మండల అధ్యక్షుడు పంకజ్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ సైదులు, కరుణాకర్‌రావు, రాధాకృష్ణ, జ్యోతి ఉన్నారు.

విద్యుత్ అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం



దామరచర్లలో మండల సర్వసభ్య సమావేశం

దామరచర్ల: గ్రామాల్లో విద్యుత్ అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదంటూ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల సర్వసభ్య సమావేశంలో విద్యుత్‌శాఖ ఏఈని వారు నిలదీయడంతో నిర్లక్ష్యం చేస్తున్న లైన్‌మన్‌లపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆ ఫిర్యాదును ఉన్నతాధికారులకు అందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జడ్పీటీసీ కేతావత్ శంకర్‌నాయక్, ఎంపీపీ కూరాకుల మంగమ్మచిన్నరామయ్య మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ముందుండాలని సూచించారు. పథకాలపైనా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, వైస్‌ఎంపీపీ కొందూటి మాధవిసిద్దయ్య, సింగిల్‌విండో చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఆర్ఐలు సూర్యకుమారి, సైదులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల రాజ్యాధికారం కోసమే టీమాస్

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- తెలంగాణలో ఆధిపత్య సంస్కృతిని పారదోలాలి
- ప్రజాయుద్ధ నౌక గద్దర్

నల్లగొండరూరల్: అట్టడుగు వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రాజ్యాధికారం కోసమే టీమాస్ ఫోరం ఏర్పడిందని, దాని కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం పట్టణంలోని బీట్‌మార్కెట్‌లో జరిగిన టీమాస్ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దొరల చేతుల్లోకి వెళ్లిందని, సామాజిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ ఉచిత విద్య, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. మాయమాటలు చెబుతూ నిరుద్యోగులను, రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నైజాం నిరంకుశ పాలనకు స్వస్తి పలికేందుకు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. కోర్టులో కొట్టివేసే వాటినే నోటిఫికేషన్‌లో వేస్తూ నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నారన్నారు. నిరుద్యోగులతో చెలగాటమాడే సీఎం



టీమాస్ ఆవిర్భావ సదస్సులో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అవలంబిస్తున్న కుల వివక్షతను బద్దలు కొట్టాలని పిలుపునిచ్చారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, అసమానతలను రూపుమాపాలన్నారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన అవలంబిస్తుండటంతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు తెలంగాణలో రాజ్యాధికారం దక్కలేదన్నారు. రానున్న కాలంలో దామాషా ప్రకారం రాజకీయ, ఆర్థిక రంగాల్లో సమానత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. సమ సమాజ నిర్మాణం కోసం టీ-మాస్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. టీ-మాస్ పోరాటం నిరంతరం ఉంటుందని జిల్లా మండల, రాష్ట్ర కమిటీలతో దశల వారిగా సమస్యలపై ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తే పేదలకు విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వంపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఫ్యూడల్ దొరల చేతుల్లోకి పోయిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు. దుక్కులు దున్నే రైతులకు బేడీలు వేసి జైళ్లకు పంపిస్తున్నారని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమేనా అని ప్రశ్నించారు. పోరు గడ్డ నల్లగొండ నుంచి ఐక్య వేదిక ప్రారంభించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సభతోనే ప్రభుత్వానికి వణుకుపుచ్చుకుంటుందన్నారు. అందరూ ఐక్యంగా ఉండి ఓటు విలువ తెలుసుకొని రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ వచ్చినా సబ్బండ వర్గాలకు న్యాయం జరగలేదని, సమసమాజ స్థాపన నిర్మాణం కోసం నేటి యువతరం ముందుకు సాగాలన్నారు. అనంతరం గద్దర్ తెలంగాణ సాధనలో జరిగిన పోరాట సన్నివేశాలను ఆట-పాటలు, నాటిక రూపంలో ప్రదర్శించి ప్రజలందరినీ చైతన్యపరిచారు. సభా ప్రారంభంలో కోలాట నృత్య ప్రదర్శన, కళాకారులు పాడిన పాటలు ప్రజలను అబ్బుర పరిచాయి. కార్యక్రమంలో నాయకులు కంచి అయిలయ్య, నారి అయిలయ్య, ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు, ప్రభంజన్ యాదవ్, గణేష్, జాన్‌విజ్ఞ, వైద్యం వెంకటేశ్వర్లు, మఫీయొద్దిన్, బిక్షపతిరావు, శంకర్‌నాయక్, పాలడుగు నాగార్జున, మల్లయ్య, రాజ్, ఆశయ్య, గోపాల్, శ్రీరాం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం



సభకు హాజరైన ప్రజలు



ప్రసంగిస్తున్న గద్దర్

దూరవిద్యలో తొలిసారిగా

సెమిస్టర్ విధానం

- డిగ్రీ, పీజీల్లో చేరికకు నేడు ఆఖరు గడువు
- కోఆర్డినేటర్ ధర్మానాయక్

నల్లగొండ: దేశంలోనే తొలిసారిగా దూరవిద్యలో సెమిస్టర్ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మూడు జిల్లాల కోఆర్డినేటర్ డాక్టర్ బి.ధర్మానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 13 అధ్యయన కేంద్రాల్లో ఈ సంవత్సరం నుంచి డిగ్రీలో సెమిస్టర్ విధానం అమలులోకి రానుందన్నారు. మొదటి సెమిస్టర్ తరగతులు సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు కొనసాగుతాయని, డిసెంబర్‌లో పరీక్షలు జరుగుతాయన్నారు. సెకండ్ సెమిస్టర్ జనవరిలో ప్రారంభమై ఏప్రిల్‌లో ముగుస్తుందని, మేలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నూతన టెక్నాలజీకి అనుగుణంగా కొత్త పుస్తకాలతో కూడిన మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేస్తామన్నారు. సెమిస్టర్ విధానంపై ప్రథమ సంవత్సరం విద్యార్థులతో పాటు కౌన్సిలర్లు (టీచర్లు)కు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 24వ తేదీన అంటే గురువారం ఆఖరుతేదీ అని పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీలో చేరే వారితో పాటు పీజీలో చేరేవారు కూడా 24న అడ్మిషన్లు పొందాలని కోరారు.

పరిశ్రమల ఏర్పాటు దరఖాస్తులను పరిశీలించాలి

- కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ టౌన్: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు చేసుకున్న వారి దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిశీలించాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో జరిగిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తు లను మూడు రోజుల్లో పూర్తి చేయాలని సూ చించారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత శాఖల వారికి తెలియజేయాలని అన్నా రు. పరిశ్రమల స్థాపనకు సంబంధిత శాఖలకు గడువులోగా తనిఖీలు పూర్తి చేసి అనుమతులు మంజూరు చేయాలన్నారు. టీఎస్ ఐపాస్ కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 128 పరిశ్రమల నుంచి 305 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 244 దరఖాస్తులు పరిశీలించామని, వీటి ద్వారా రూ.26,755 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలి పారు. 6,279 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. 30 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. 12 దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా 19 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో డీఐసీ జీఎం కోటేశ్వర్‌రావు, డీపీవో గోపాల్, ఎల్‌డీఎం సూర్యం, జిల్లా రిజిస్ట్రార్ వాసుదేవరావు, జౌళిశాఖ ఏడీ సంజీవరావు, డిక్కి నల్లగొండ కోఆర్డినేటర్ శైలేంద్రకుమార్, ఆర్టీఏ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

విమోచనాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల

నల్లగొండ విద్య: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక మంది ఉద్యమకారుల బలిదానాల వల్ల హైదరాబాద్ సంస్థానానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని, కర్ణాటక, మహారాష్ట్రల ప్రభుత్వాలు అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన ప్రభుత్వం మాత్రం ఉత్సవాలు నిర్వహించకపోవడం అమరవీరులను విస్మరించడమేనన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్‌లలో పార్టీని నిర్మాణం చేయడం ద్వారా రాబోయే రోజుల్లో మండలంలో బలమైన శక్తిగా బీజేపీని తయారు చేయాలని సూచించారు. పార్టీ మండలాధ్యక్షుడు భోగరి అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, పోతెపాక లింగస్వామి, ఎస్‌కె. పాషా, ముత్యాల శంకర్‌రెడ్డి, మల్లేశ్, రవి, సత్తమ్మ, భార్గవి, నర్సింహ, వెంకన్న, అంబేద్కర్, వేణు, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, యాదయ్య, ఆంజనేయులు, కొత్త లింగస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

మినీ లోకం



డాక్టర్‌గారు థర్మామీటర్ పెట్టమన్నది నోట్లో..!!

మంచి మాట

ముందు నీ లక్ష్యాన్ని నిర్ణయించుకో.. తర్వాత దాన్ని సాధించడానికి కృషి చెయ్యి



● బ్రూస్‌లీ

సమాచారం

టీఎస్‌యూ
జిల్లా అధ్యక్షుడిగా నవీన్

నల్లగొండ విద్య: తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్, రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మి, టీఎస్‌యూ వ్యవస్థాపకుడు సందీప్ చమార్, రాంచందర్, వెంకటేష్, భాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జ

ఎన్జీలో గెస్ట్ అధ్యాపకులు కోసం
దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో డిగ్రీ, పీజీ తరగతులను బోధించేందుకు గెస్ట్ అధ్యాపకుల కోసం ఆసక్తి కలిగిన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రావుల నాగేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో గణితం-1, రసాయన శాస్త్రం-1, ఇండస్ట్రీయల్ కెమిస్ట్రీ-1, పీజీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ-1, ఎంకాం-1 పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. అర్హులైన వారు ఈనెల 28వ తేదీన కళాశాలలో అన్ని సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. కనీస అర్హత సంబంధిత సబ్జెక్టుల్లో 55శాతంతో ఉత్తీర్ణత, పీహెచ్‌డీ, నెట్, స్లెట్‌లో అర్హులైన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన

భూసారం.. నిస్సారం





భువనగిరి యాదాద్రి జిల్లాలో సేకరించిన మట్టినమూనాలు

భువనగిరి భూసార పరీక్షాకేంద్రంలో మట్టిని పరీక్షిస్తున్న ఏవో చంద్రకళ

- మట్టి మూటలిప్పని మినీ ల్యాబ్‌లు
- ప్రధాన పరీక్ష కేంద్రానికి చేరని నమూనాలు
- ఫలితాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం
- సమగ్ర రైతు సర్వేలో వ్యవసాయ సిబ్బంది నిమగ్నం
- భూసార పరీక్షల్లో తాత్సారం
- ఆందోళనలో అన్నదాత
- వర్షాల రాక ఓ కారణమే

(యాదాద్రి-ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ అర్బన్, నేరేడుచర్ల)

వ్యవసాయ భూముల్లో సారాన్ని లెక్కించేందుకు రెండేళ్లకు ఒకసారి చేపట్టే భూసార పరీక్షల ఫలితాలు నిస్సారమవుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బూడిదరంగు, నల్లరేగడి, ఎర్రచల్క భూములు విస్తరించి ఉన్నాయి. ఆయా భూముల్లో నిక్షిప్తమైన సారాన్ని లెక్కించేందుకు జరుగుతున్న భూసార పరీక్షల నిర్వహణ ప్రక్రియ మందగమనంలో సాగుతోంది. దీంతో గ్రామీణ ప్రాంత రైతాంగానికి సకాలంలో ఫలితాలు అందడంలేదు. ఫలితంగా వ్యవసాయ క్షేత్రాల్లో భూసార పరిరక్షణకోసం తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తల విషయంలో రైతాంగంలో అవగాహన లోపిస్తోంది. ఖరీఫ్, రబీ పంటల సాగుకు ముందుగా ఫలితాలు అందకపోవడంవల్ల సంప్రదాయ పద్ధతిలో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను రైతులు వినియోగిస్తున్నారు. భూసారాన్ని పెంచేందుకు అవసరమయ్యే రసాయన పోషకాలను ఏస్థాయిలో ఉపయోగించాలో తెలియక రాబడిని కోల్పోయి రైతాంగం ఆర్థికంగా చితికిపోతోంది.



మిర్యాలగూడ భూసార పరీక్ష కేంద్రం

● నమూనాల సేకరణలో నిర్లక్ష్యం

గ్రామీణ ప్రాంత రైతుల్లో నూతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, భూసర పరీక్షలు, చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన పెంచేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారులు పనిచేస్తున్నారు. ఏఈవోల సేవలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ప్రతి ఐదువేలమంది రైతులకు ఒక ఏఈవోను నియమించింది. వీరంతా గ్రామాల్లోని రైతులను భూసార పరీక్షలు చేయించుకునేందుకు చైతన్యపర్చాల్సినప్పటికీ అలాంటి చర్యలను క్షేత్రస్థాయిలో మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

● మట్టిమూటలు విప్పని మనీల్యాబ్‌లు

భూసారపరీక్ష కేంద్రాలను సేవలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. క్షేత్రస్థాయిలో పనిచేసే విస్తరణాధికారులకు భూసార పరీక్షల నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తూ అవసరమైన పరికరాలను సరఫరాచేశారు. ఈఏడాది నల్లగొండ జిల్లావ్యాప్తంగా 22,121 నమూనాలు సేకరించి భూసారపరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో జిల్లాలో ఏర్పాటు చేసిన 103 మినీల్యాబ్‌ల ద్వారా 15,450 నమూనాలు పరీక్షించి ఫలితాలను ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో అమల్లోకి రాలేదు. కొన్ని మండలాల్లో మినీల్యాబ్‌లకు వచ్చిన మట్టినమూనా మూటలను విప్పని పరిస్థితి కనిపిస్తోంది. మిర్యాలగూడలోని ప్రధాన కేంద్రంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన మండలాలనుంచి వచ్చిన శ్యాంపిల్స్‌ను పరీక్షిస్తారు. అయితే నల్లగొండ జిల్లాలోని మూడు డివిజన్లనుంచి 11,018 నమూనాలు పంపించాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం 1,860 నమూనాలు మాత్రమే ల్యాబ్‌కు చేరాయి. 650 నమూనాలను పరీక్షించి నివేదికను ఆన్‌లైన్‌లో నమోదుచేశారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 22,121 నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 70 మినీల్యాబ్‌ల ద్వారా 7,650 నమూనాల పరీక్షలు పూర్తిచేయాలి. రెండు జిల్లాల్లోనూ మినీల్యాబ్‌ల ద్వారా ఇప్పటి వరకు చేపట్టిన భూసార పరీక్షలు రెండంకెల సంఖ్య దాటలేదు. సూర్యాపేట జిల్లానుంచి మిర్యాలగూడ ల్యాబ్‌కు 14,471 నమూనాలు చేరాల్సినప్పటికీ కేవలం 1200 మాత్రమే పరీక్షల నిమిత్తం సమర్పించగా 200 నమూనాలు పరీక్షలు పూర్తిచేసి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. భూసార పరీక్షలకోసం సేకరించడంలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో నిర్థిష్ట లక్ష్యం నెరవేరకపోగా, ప్రధాన కేంద్రానికి సకాలంలో మట్టినమునాలు చేరడం లేదు. దీంతో రైతులకు భూసార పరీక్షల ఫలితాలు అందని ద్రాక్షలా మారాయి. కాగా, జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన మినీల్యాబ్‌లలో ఫర్నీఛర్, కరెంట్ సౌకర్యం, సరిపడా గదులు లేకపోవడంతో పరికరాల వినియోగం కష్టతరంగా మారిందని ఏఈవోలు చెబుతున్నారు.

● నల్లగొండ జిల్లా..

మినీల్యాబ్‌లు - 103
భూసార పరీక్షల లక్ష్యం- 15,450
ఇప్పటి వరకు పూర్తిచేసినవి - 186

● సూర్యాపేట జిల్లా..

మినీల్యాబ్‌లు - 70
భూసార పరీక్షల లక్ష్యం- 7,650
ఇప్పటి వరకు పూర్తిచేసినవి - 68

● మిర్యాలగూడ ప్రధాన కేంద్రంలో..

● నల్లగొండ జిల్లా టార్గెట్ - 11,018
ల్యాబ్‌కు చేరిన శ్యాంపిల్స్ - 1860
పరీక్షలు పూర్తయినవి - 650
● సూర్యాపేట జిల్లా టార్గెట్ - 14,471
ల్యాబ్‌కు చేరిన శ్యాంపిల్స్ - 1200
పరీక్షలు పూర్తయినవి - 200



నేరేడుచర్లమినీ భూసార కేంద్రం ల్యాబ్

సూర్యాపేట జిల్లాలో..

సూర్యాపేట జిల్లాలో మొత్తం ఈ ఏడాది 22,121 శాంపిల్స్ తీసుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు 13,438 నమూనాలు తీసుకున్నారు. సూర్యాపేటలో ఉన్న భూసార పరీక్షా కేంద్రం పనిచేయకపోవడంతో నల్లగొండ, మిర్యాలగూడలలో భూసార పరీక్షలు చేయించేవారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో భూసరా పరీక్షల లక్ష్యం నెరవేరలేక పోయింది. ప్రభుత్వం కొత్తగా మినీల్యాబ్‌లు ఏర్పాటు చేసింది. భూమిలో ఉన్న రసాయనాలను గుర్తించి వాటికి తగిన విధంగా రైతులు ఎరువుల వాడకం చేసేందుకు భూసార పరీక్షలు ప్రభుత్వం యేటా నిర్వహిస్తుంది.

సూర్యాపేట జిల్లాలో 51 మినీ ల్యాబ్‌లు

సూర్యాపేట జిల్లాలో 51 మినీ భూసార పరీక్షా ల్యాబ్‌లు ఏర్పాటుచేశారు. ప్రతి మండలకేంద్రంలో ఈ ల్యాబ్‌లు పనిచేస్తాయి. విస్తరణాధికారులున్న మండలాల్లో ప్రతి విస్తరణాధికారికి ఒక ల్యాబ్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 71క్లస్టర్లు ఏర్పాటు చేశారు. క్లస్టర్‌లో ఉన్న ఎకరాల ఆధారంగా విస్తరణాధికారులు భూసార పరీక్షలకు మట్టి సేకరిస్తారు. జిల్లాలో మొత్తం వ్యవసాయ విస్తరణాధికారులు 60 మంది ఉన్నారు.

సాగుభూమిలో రసాయనాల పరిమాణం ఎకరాకు కిలోగ్రాముల్లో..

రసాయన	కనిష్ఠస్థాయి	ప్రస్తుతం	గరిష్ఠస్థాయి
నైట్రోజన్	112	86	224
భాస్వరం	10	32.5	24
పొటాషియం	58	210	136
సల్ఫర్	10	18	22

యాదాద్రి జిల్లాలో...

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16 మండలాల్లో దాదాపు 2లక్షల 10వేల మంది రైతులున్నారు. సాగు విస్తీర్ణం 6లక్షల ఎకరాల వరకు ఉంటుంది. జిల్లాలో 2016-17 సంవత్సరంలో 14,479 వ్యవసాయ క్షేత్రాలనుంచి మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి రైతులకు సాయిల్ హెల్త్‌కార్డులు అందజేశారు. వీరు దీని ప్రకారం ఆ భూమి సారం, పోషక విలువ లోపాలు తెలుసుకుని సుస్థిర వ్యవసాయ పద్ధతులు అనుసరించడానికి అవకాశం ఏర్పడింది. ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 16మండలాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది 13,782 మట్టి నమూనాలను సేకరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా.. ఇప్పటివరకు కేవలం 682 మట్టి నమూనాల పరీక్షలు మాత్రమే పూర్తిచేశారు. భూసార పరీక్షలకు క్షేత్రస్థాయిలో తగిన సదుపాయాలు లేకపోవడం.. వ్యవసాయ సిబ్బంది సమగ్రరైతు సర్వే పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఉండటం కారణంగా భూసార పరీక్షలు ముందుకు సాగడంలేదు. అయితే అధికారులు మాత్రం ఈ ఏడాది మట్టి నమూనాల లక్ష్యాలను మార్చి 2018వరకు పూర్తిచేసి రైతులకు అందజేస్తామని అంటున్నారు. కురుస్తున్న వర్షాలతో కొంత ఇబ్బంది పడుతున్నామని పేర్కొంటున్నారు.

జిల్లాలో ఒక భూసార పరీక్షా కేంద్రం.. 68 మినీల్యాబ్‌లు

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక భూసార పరీక్షా కేంద్రం, మరో 68 మినీ ల్యాబ్‌లు ఉన్నాయి. జిల్లాకేంద్రంలో పూర్తిస్థాయి భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అదేవిధంగా జిల్లాలోని 68 వ్యవసాయ క్లస్టర్లలో మినీ ల్యాబ్‌లను ఏర్పాటుకు ప్రతిపాదించారు. ప్రతి వ్యవసాయ క్లస్టర్‌లో వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి భూసార పరీక్షలకు మినీల్యాబ్‌ల ద్వారా తాము సేకరించిన మట్టి నమూనాల పరీక్షలు నిర్వహించి.. వాటి ఫలితాలను రైతులకు అందజేయాల్సి ఉంటుంది. అయితే జిల్లాలో వ్యవసాయ శాఖ 68 క్లస్టర్ల ఏర్పాటు చేసినప్పటికీ.. జిల్లాలో 47 మంది ఏఈవోలు మాత్రమే పనిచేస్తున్నందున, జిల్లాలో 53 వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులకుగాను ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా 22మంది వ్యవసాయ అధికారులకుగాను 18మంది మాత్రమే పనిచేస్తుండగా.. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆన్‌లైన్‌లో నిక్షిప్తం



కేంద్రానికి వచ్చిన మట్టి నమునాలను శాస్త్రీయపద్ధతిలో పరీక్షిస్తున్నాం. అనంతరం వచ్చిన ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. మొత్తం 11 రకాల పరీక్షలను గతంలో కంటే భిన్నంగా చేపడుతున్నాం. రైతులకిచ్చిన రిజిస్ట్రేషన్ నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో భూసార ఫలితాలు తెలుసుకోవచ్చు.

- శాంతి నిర్మల, భూసారపరీక్ష కేంద్రం, ఏడీఏ, మిర్యాలగూడ

అవగాహన పెంచాలి



భూసార పరీక్షలకోసం గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన మినీల్యాబ్‌ల సేవలను రైతులకు వివరించాలి. భూసార పరీక్షలతో కలిగే లాభాలను వివరించడం వలన రైతుల్లో ఆసక్తి పెరుగుతుంది. అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. అధికారులు పరీక్షల ఫలితాలను సకాలంలో అందిస్తే ప్రయోజనం ఉంటుంది.

- వనం సత్యనారాయణ, రైతు, శెట్టిపాలెం

తగిన సిబ్బంది లేకనే..



భూసార పరీక్షలు చేయాల్సి ఉండగా ఈ సీజన్‌కు సమగ్ర సర్వే పనులు జరుగుతున్నందున పూర్తిస్థాయిలో పని పూర్తి చేయలేక పోయాం. 5వేల ఎకరాలకు ఒక విస్తరణాధికారి ఉండాలి. దాదాపుగా ప్రతి మండలానికి నలుగురు చొప్పున ఖచ్చితంగా ఉండాలి. కానీ నేరేడుచర్ల మండలంలో ఒక్కరు మాత్రమే ఉన్నారు.

- వ్యవసాయాధికారి శ్రీనివాస్(నేరేడుచర్ల)

పని ఒత్తిడితో ఇబ్బంది



సమగ్ర రైతు సర్వే పనులు ఒత్తిడి కారణంగా భూసార పరీక్షలు చేయలేక పోయాం. ఇటీవల కురుస్తున్న వర్షాలు భూసార పరీక్షలకు అనుకూలంగా లేవు. దీంతో కొంత ఆలస్యం జరిగింది. తడి మట్టి భూసార పరీక్షలకు పనికిరాదు. పొడి మట్టి కావాల్సి ఉంది. ఖరీఫ్ ప్రారంభం కావడంతో సమస్యగా ఉంది.

- స్వప, వ్యవసాయ విస్తరణాధికారి, నేరేడుచర్ల

కాలుష్యంపై ఉద్యమం

కాలుష్య కాసారంగా మారిన మూసీ నది



- ● కాలుష్యకారక పరిశ్రమలపై ఊపందుకుంటున్న ప్రజా ఉద్యమాలు
- ● యాజమాన్యాల ఉక్కిరిబిక్కిరి

చౌటుప్పల్ టౌన్ : కాలుష్యకారక కెమికల్ పరిశ్రమల(బల్క్ డ్రగ్)పై ప్రజా ఉద్యమాలు ఊపందుకుంటుండడంతో యాజమాన్యాలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. వాయు, జల, శబ్ధ కాలుష్యాలను వెదజల్లుతున్న కెమికల్ పరిశ్రమలతో రైతులు, నివాస ప్రాంత ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయన పదార్థాలను బహిరంగ ప్రదేశాలలో పారబోస్తుండడంతో పరిసర ప్రాంతాలు, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. పచ్చని వ్యవసాయ భూములు మాడిపోతున్నాయి. గడ్డి సైతం మొలకెత్తని విపత్కర పరిస్థితులు నెలకొంటున్నాయి. మరికొన్ని పరిశ్రమల ఆవరణలో వెయ్యి, రెండు వేల అడుగుల లోతు వరకు పెద్ద సైజు బోర్లు వేసి వ్యర్థ రసాయన జలాలను అందులోకి పంపింగ్ చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ నీటితో వ్యవసాయం చేస్తే పంటలు మాడిపోతున్నాయి. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దర్గంధం ఆవరిస్తోంది. రాత్రి వేళల్లో పరిశ్రమల పొగ గొట్టాల నుంచి వెలువడే విష తుల్య వాయువులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులతో విసిగిపోయిన రైతులు, ప్రజలు ఉద్యమాల బాట పట్టారు.

జిల్లాలో పరిస్థితి...

యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, బొమ్మలరామారం, బీబీనగర్ మండలాల్లో సుమారు 150 వరకు చిన్న, పెద్ద కెమికల్ పరిశ్రమలు ఉన్నాయి. చౌటుప్పల్, బొమ్మలరామారం మండలాల్లోనే ఈ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. రాజధాని శివారు ప్రాంతంలో ఉన్న ఈ పరిశ్రమలకు వ్యర్థ రసాయనాలను మూసీ నదిలో కలిపేందుకు అనువుగా ఉంటుంది.

మూసీ నదిలో...

జిల్లా నుంచి పారుతున్న మూసీ నది వ్యర్థ రసాయనాలకు ఆలవాలంగా మారింది. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయనాలను ట్యాంకర్ల ద్వారా రాత్రి వేళ మూసీ నదిలో కలుపుతున్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ఒక కెమికల్ పరిశ్రమ యాజమాన్యం ఇటీవల వ్యర్థరసాయనాలను మూసీలో కలిపేందుకు వెళ్తుండగా గమనించిన పోలీసులు వెంబడించి హయత్‌నగర్ మండలంలో ట్యాంకర్‌ను పట్టుకున్నారు. ఈ సంఘటనపై పీసీబీ కేసు నమోదు చేసింది. కేసుల సంఘటనలు అటు పెడితే మూసీలో వ్యర్థ రసాయనాలు కలుపుతున్న వైనం మాత్రం యథేచ్ఛగా సాగుతోంది. వ్యర్థ రసాయనాలను పారబోసేందుకు కొంతమంది ట్యాంకర్లను కొనుగోలు చేశారు. తక్కువ ఖర్చుతో పరిశ్రమల యాజమాన్యాలు వ్యర్థ రసాయనాలను పారబోసే ప్రక్రియను గ్రామాల్లోని అనుకూల వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ట్యాంకర్లను అడ్డగించిన రైతులపై దాడులు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

వ్యవసాయ భూముల్లో వ్యర్థాల పారబోత

వ్యవసాయ భూముల్లో పారబోస్తున్న వ్యర్థ రసాయనాలతో భూమి కొంత భాగం మాడిపోతుంది. కొంత కాలం వరకు పంటలు పండడం కాదుగదా.. పిచ్చిమొక్కలు సైతం మొలకెత్తని పరిస్థితి నెలకొంటోంది. లోయలు, జనసంచారం లేకుండా నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాలను ఎంచుకొని వ్యర్థరసాయనాలను ట్యాంకర్ల ద్వారా పారబోస్తుంటారు. గడ్డిలో కలిసి ఉన్న వ్యర్థాలను తిన్న మూగ జీవాలు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి.

ముందు ఇలా రెక్కీ నిర్వహిస్తారు...

వ్యర్థ రసాయనాలను పారబోసేందుకు రెండు, మూడు రోజుల ముందుగా ట్యాంకర్ల లీజుదారులు కొన్ని ప్రాంతాలను ఎంచుకొని రెక్కీ నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాలపై అవగాహన చేసుకుంటారు. ఏ ప్రాంతం అనువుగా ఉంటుందో ఖచ్చితమైన నిర్ధారణకు వస్తారు. ట్యాంకర్ వెళ్లే సమయంలో ఆ రూట్‌లో ముందుగానే కొంతమందిని నిఘా కోసం నియమిస్తారు. సెల్ ఫోన్ ద్వారా ట్యాంకర్ డ్రైవర్‌కు ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని చేరవేస్తుంటారు. ముందు అనుకున్న ప్రకారం నిర్ణీత ప్రదేశంలో వ్యర్థ రసాయనాలను వదులుతారు. ఎవరైనా అడ్డు పడితే డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. వినకుంటే దాడులు చేస్తారు.

ట్రీట్‌మెంట్ ప్లాంట్లతో అధిక వ్యయం

వాస్తవానికి కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలి. కానీ అది ఖర్చుతో కూడుకున్న ఆనం కావడంతో ఏ పరిశ్రమ కూడా అలా చేయకుండా బహిరంగంగా వ్యర్తాలను వదులుదోంది. కెమికల్ పరిశ్రమలలో ఉత్పత్తిని బట్టి నిర్ణీత వ్యర్థ రసాయనాలను శుద్ధి చేసేందుకు హైదరాబాద్‌లోని జీడిమెట్ల ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో అనుమతి ఉంటుంది. కానీ నిబంధనల కంటే ఎక్కువగా ఉత్పత్తి చేయడం, దీంతో వ్యర్థరసాయనాలు ఎక్కువగా రావడం జరుగుతుంది. లెక్కలకు రాని ఉత్పత్తులతో వచ్చే వ్యర్థ రసాయనాలను ప్రభుత్వానికి తెలియకుండా ఇలా బయటి ప్రాంతాల్లో పారబోస్తుంటారు. అదే పరిశ్రమలో సొంతంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టుకోవచ్చు. కానీ వ్యర్థ రసాయనాలను శుద్ధి చేసేందుకు ఎక్కువ వ్యయం జరుగుతుంది. దీంతో పరిశ్రమల యాజమాన్యాలు అడ్డదారులు తొక్కుతున్నాయి.

ఉద్యమాల బాట

కెమికల్ పరిశ్రమలతో సంభవిస్తున్న దుష్పరిణామాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురియవుతున్న ప్రజలు ఉద్యమాల బాటపట్టారు. చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి మండలాలలో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. దోతిగూడెం శివారులోని హెజెలో కెమికల్ పరిశ్రమ వద్ద గత నెల 12 న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. ఈ సంఘటన పెద్ద సంచలనాన్ని సృష్టించింది. అదే విధంగా కాలుష్యకారక కెమికల్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ మండలంలోని తంగడపల్లి, జైకేసారం, ఆరెగూడెం, ధర్మాజిగూడెం, మందోళ్లగూడెం, ఎస్.లింగోటం తదితర గ్రామాల్లోని రైతులు, ప్రజలు కలెక్టర్, ఆర్డీవోలకు వినతి పత్రాలు సమర్పించారు. ఎస్.లింగోటం శివారులో నిర్మాణం జరుగుతున్న వీణ కెమికల్ పరిశ్రమ పనులను స్థానికులు అడ్డుకున్నారు. ఈ సంఘటనపై పోలీస్‌స్టేషన్‌లో పరిశ్రమ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. దీంతో గ్రామస్థుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది.





హెజెలో కంపెనీ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు (ఫైల్)



పరిశ్రమపై న్యాయపోరాటం చేస్తాం

చౌటుప్పల్ మండలం తంగడపల్లి శివారులోని పరిశ్రమలపై కోర్టులో పిటిషన్ వేసి న్యాయ పోరాటం చేస్తాం. పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యాన్ని భరించలేకపోతున్నాం. పీసీబీ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఇక న్యాయపోరాటమే చేయాలని నిర్ణయించాం.

- బాల్యం వెంకటాచలపతి, న్యాయవాది, చౌటుప్పల్

తప్పుడు పత్రాలతో కెమికల్ పరిశ్రమ నిర్మాణం



ఎస్.లింగోటంలో తప్పుడు పత్రాలతో వీణ కెమికల్ పరిశ్రమను నిర్మాణం చేస్తున్నారు. ఈ పరిశ్రమను నిలిపివేయాలని కలెక్టర్, ఆర్డీవోలకు వినతిపత్రాలు అందజేసిన ఎలాంటి పలితం లేదు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలు వెదజల్లుతున్న వాయు, జల కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవా లేని పక్షంలో పరిశ్రమ నిర్మాణ పనులను అడ్డుకుంటాం

- బొడిగె ఆనంద్ గౌడ్, రైతు, ఎస్.లింగోటం

కలుషితమైన పీసీబీ



పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తిపడి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వ్యర్థరసాయనాలతో పర్యావరణం దెబ్బతింటోంది. ఇదే పరిస్థితి మరి కొంత కాలం కొనసాగితే గ్రామాలు ఖాళీ చేయవలసివస్తుంది. పరిశ్రమల కాలుష్యంపై ఉద్యమాలు సాగిస్తున్నాం. అంతిమ విజయం ప్రజలదే...

- కాయితీ రమేష్ గౌడ్,వైస్ ఎంపీపీ, చౌటుప్పల్

మేలు కంటే కీడే ఎక్కువ



కెమికల్ పరిశ్రమలతో మేలు కంటే కీడు ఎక్కువగా జరుగుతోంది. కెమికల్ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం, వ్యర్థ రసాయనాలతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చౌటుప్పల్ ప్రాంతం మరో పటాన్ చెరువుగా మారబోతోంది. కాలుష్యాలతో ప్రాణ కోటికి ప్రాణాంతకంగా మారింది. కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి.

- చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ, చౌటుప్పల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

RAGHUVARAN IS BACK

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00

సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM

సెన్సేషన్ ఇన్నోమియ - ఖైరతాబాద్ 2.15 PM

ASIAN మూసాపేట్ 11.00,2.30,9.30
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM
ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.20PM
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30

Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.55 PM
Cinépolis ఎ/సి - మల్కాజ్‌గిరి 5.05 PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 5.05 PM
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.15 PM
Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
కాటేదాన్11.00,2.00,6.00,9.00
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
ASIAN హన్మకొండ 10.25,7.40PM
GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
దుర్గ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ

సాగర్ డీలక్స్ - మెదక్
సంతోష్ - రామాయంపేట
అశోక ఎ/సి - కల్వకుర్తి
అలంకార్ - సూర్యాపేట్
వెంకట్రామ - వరంగల్
సాంబవి - ఖాజిపేట్
సంతోష్ - రామయంపేట్

సాయిరాం - పోచంపల్లి
వెంకటలక్ష్మీ ఎ/సి - చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
వెంకటేశ్వర - మర్రిపెడ

GLOBAL CINEMAS

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 6.00,9.00

SVC **సంగీత** 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC **ఈశ్వర్** 70 ఎంఎం ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.5 0,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10
ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం11.15,2.15,6.15,9.15

SVసినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్11.00,2.00,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

గణనాథుడికి ప్రియమైన పాలవెల్లి

● పండ్లు, పూలతో పందిరి అలంకరణ



వినాయకుడు పర్యావరణ ప్రేమికుడే కాదు... భక్తుల ప్రేమికుడు కూడా... తనను కొలిచేవారు సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వినాయకుడు ఎప్పుడూ కాంక్షిస్తాడట. అందుకే గణేష చతుర్థి రోజున తనకు పండ్లతో అలంకరించిన పాలవెల్లి కట్టమని రుషుల ద్వారా చెప్పించాడని పురాణాల్లో ఉంది. ఆరోగ్య కారణాలను దృష్టిలో పెట్టుకుని ఈ కాలంలో దొరికే పండ్లను తినమన్నారు. అయితే మనం ఆయా పండ్లను ఎంత వరకు తెచ్చుకుని తింటామో తెలియదు. దీనికి ఆర్థిక పరిస్థితి సహకరించాలి. అందుకే వాటిని తన పూజకు తెచ్చుకోమని, కనీసం తన పూజ ద్వారా అయిన ఈ పండ్లను తింటారని వినాయకుడు రుషుల ద్వారా మనకు చెప్పించాడని, పురాణాల్లో ఉంది. తాత్వికంగా చూసినప్పుడు పాలవెల్లి అంతరిక్షానికి సంకేతం. దానికి కట్టిన పండ్లు గ్రహాలు, నక్షత్రాలకు సంకేతం. ఇలా చేస్తే మనకు ఉన్న గ్రహదోషాలు పోయి శాంతి కలుగుతుంది.

-కోదాడ/కోదాడ రూరల్/అనంతగిరి

● 'గజ' అన్న శబ్దంలో 'గ' అంటే 'గతి'. 'జ' అంటే 'జన్మ' అన్న అర్థాలున్నాయి. గతి తప్పకుండా జన్మనిచ్చే గజ ముఖాన్ని మనం పూజించడం ఆచారం. శ్రీ విద్యార్ణవ తంత్రం 15విధాల గణపతులను, శారదా తిలకం 50 విధాల గణపతులను, ఆగమ శాస్త్రాలు 21 విధాల గణపతులను వివరించాయి.

● యోగ సాధకులకు వినాయకుడు పరబ్రహ్మ.. వర్తకులకు నాట్యాచారుడు.. భాగవతులకు నాట్యమూర్తి.. విద్యార్థులకు విద్యాధిపతి.. ప్రజలకు సంకట హారుడు.. ఉపాసకులకు ఉపాస్య దైవం.

● యోగ శాస్త్ర ప్రకారం.. మన శరీరం షట్చక్ర సమన్వితం. ఈ ఆరు చక్రాల్లో మొదటిది 'మూలాధార' చక్రం. దానికి అధిపతి గణపతి. అందుకే అన్ని పూజల్లో గణపతిని పూజించడం ఆచారం.



● గణపతి మూలాధార స్థితుడు. మూలాధారం పృథీతత్వం. అందుకే మట్టి గణపతిని పూజిస్తాం. మూలాధార చక్ర దళాలు ఎరుపు రంగులో ఉంటాయి. అందుకే గణపతికి ఎర్రని వస్త్రాలు ధరింపజేయడం సంప్రదాయం.

● గణేశ ఖండంలోని కృద ఖండంలో గణేశుడు నాలుగు యుగాల్లో ఉన్నట్లు ఉంది. భాద్రపద శుద్ధ చతుర్థి నాడు పగలు కానీ, బహుళ శుద్ధ చవితి నాటి రాత్రి కానీ గణపతిని పూజించినట్లయితే ఇష్టార్థసిద్ధి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

● సమస్త దేవతలను పూజించిన ఫలం దక్కాలంటే మొదట వినాయకుడ్ని పూజించాలి. గరికలో ఆరోగ్య ప్రయోజనాలతోపాటు ఆధ్యాత్మిక ప్రయోజనాలు దాగి ఉన్నాయి. దేవతా మూలికగా పేరెన్నికగన్న గరికలో 9రకాలున్నాయి. సంస్కృతంలో అర్చక పుష్పం అని పిలువబడే గరికతో విఘ్నేశ్వరుడిని పూజిస్తే సమస్త దోషాలు, విఘ్నాలు తొలగుతాయి. గరిక సూర్య భవవానుడికి ప్రీతికరం. అందుకే ఆయన అనుగ్రహంలో ఆరోగ్యం ప్రాప్తిస్తుందని పండితులు చెబుతున్నారు.

వినాయక చవితి ఎలా జరుపుకోవాలంటే..!



ఉదయం 5గంటలకు లేవాలి. పూజా మందిరం శుభ్రపరుచుకోవాలి. గడపకు పసుపు కుంకుమ పూయాలి. గుమ్మానికి తోరణాలు కట్టుకోవాలి. పూజా మందిరంలో ముగ్గులు వేసుకోవాలి. తలస్నానం చేయాలి. ఆకు పచ్చ రంగు వస్త్రాలు ధరించడం సంప్రదాయం. పట్టు వస్త్రాలైతే మరీ మంచిది. పూజా మందిరంలోని పటాలను గంధం, కుంకుమతో అలంకరించాలి. కలశంపై ఆకు పచ్చరంగు వస్త్రం ఉంచాలి. బంకమట్టితో చేసిన వినాయకుడ్ని ప్రతిష్టించుకోవాలి. పసుపు, బియ్యం కలిపి అక్షితలు తయారు చేసుకోవాలి. కలువ పువ్వులు, బంతిపువ్వులతో పూజ చేయాలి. అలంకరణకు చామంతి పూలు వాడాలి. ఉండ్రాళ్లు నైవేద్యంగా ఉంచాలి. బూరెలు, గారెలు సమర్పించ వచ్చు. వెలక్కాయ నివేదించాలి. గణపతి అష్టోత్తరం పారా యణం చేయాలి. సంకటనాశన గణేషస్తోత్రం చేయాలి. గణపతి సహస్రనామం జరిపించాలి. గణపతి జపం మరీ ముఖ్యం. కాణిపాకం, అయినవల్లి వినాయకుడ్ని దర్శించుకుంటే పుణ్యం. గణపతి ధ్యాన శ్లోకం చేయాలి. హస్త నక్షత్రం, బాద్రపద శుద్ధచవితి. ఉదయం 12గంటల లోపు పూజ పూర్తి చేయాలి. కంచు దీపాలు వెలిగించాలి. వత్తుల సంఖ్య ఏడు ఉండాలి. పంచహారతి ఇవ్వాలి. నుదుట విభూది ధరించాలి. ఓం గం గణపతయే నమః జపానికి రుద్రాక్ష మాల వాడాలి. మెడలో స్పటిక మాల ధరించాలి. మాలకు గణపతి ప్రతిమ ఉండాలి. పంచామృతాలతో అభిషేకం చేయాలి. ఉత్తరం దిక్కుకు తిరిగి పూజ చేయాలి.


మహా.. గణపతిం భజే..

సాక్షాత్తు అగ్ని స్వరూపుడైన అనిలాసురుడనే భయంకరమైన రాక్షసుడు దేవతలను భస్మీపటలం చేయడానికి వస్తుండగా, బాల గణేశుడు పర్వతమంత ఎత్తు ఎదిగి మింగడంతో ఒళ్లంతా మంటలు పుట్టాయి. ఆ మంటలు భరించలేక బాల గణేశుడు నేలపై పడి దొర్లసాగాడు. ఆ బాధులు తగ్గించడానికి ఇంద్రుడు గణేశుడి శిరస్సుపై అమృతమయమైన చంద్రుణ్ణి ఉంచాడు. బ్రహ్మదేవుడు సిద్ధి, బుద్ధి అనే కన్యలను రప్పించాడు. విష్ణుమూర్తి తన చేతిలోని చల్లటి కమలం ఇచ్చాడు. వరుణుడు చల్లటి వర్షం కురిపించాడు. శివుడు తన సర్పాన్ని గణేశుడి ఉదరానికి చుట్టాడు. ఇంతజేసినా గణేశుడి మంటలు చల్లారలేదు. ఆ సమయంలో 88వేల మంది మునులు ప్రతిఒక్కరూ 21పచ్చటి గరికలు గజాననుడి శిరస్సుపై ఉంచారు. అప్పుడు గణేశుడి దేహం చల్లారి శాంతిని పొందింది. 'ఈ రోజు నుంచి నాకు గరికలు సమర్పించే వారికి కొన్ని వేల యజ్ఞాలు, వ్రతాలు, దానాలు, తీర్థయాత్రలు చేసిన పుణ్యఫలం వస్తుంది' అని గణేశుడు సెలవిచ్చాడు.

> **"విఘ్నాంధకార సూర్యాయ మహాదేవాయతే నమః" అంటూ ఏ కార్యం మొదలు పెట్టినా ప్రథమంగా విఘ్నేశ్వరుడిని ధ్యానించడం అనే ఆచారం భూ లోకంలోనే కాదు దేవలోకంలోనూ ఉంది. వేదా లకు ఆది స్వరూపమైన 'ఓంకార' రూపమే గణపతి. గణపతి.. బృహస్పతి.. బ్రాహ్మణస్పతి.. ఈ మూడు గణపతి వాచకాలే. వేద మంత్రాలే గణాలు.. బ్రాహ్మణములు.. వాటికి అధిపతి గణపతి. పంచభూ తాలకు సంకేతం గణపతి.**
>
> **- నల్లగొండ/మోత్కూరు**



వినాయక చతుర్థి రోజు గరికపత్రంలో గణపతిని పూజచేసి.. ఆ తర్వాత బెల్లం నైవేద్యంగా పెట్టి పూజచేసి విశిష్ట ఫలితాలు పొంద వచ్చు. గరికతో వినా యకుడితోపాటు దుర్గాదేవిని పూజిస్తే మరింత మంచిది. గరిక మాలను విఘ్నే శ్వరుడికి సమర్పిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయమ వుతాయి. వినాయక చతు ర్థికి 21 పత్రాలతో పూజ చేసినా వినాయకుడికి ఎంతో ఇష్టమైనది ఈ దుర్వార పత్రమే (గరికె). దీంతో పూజ చేసేవారిని గణపతి అనుగ్రహం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. వినాయ కుడి వద్ద పూజ చేసిన గరికను బీరువాల్లో, నగదు భద్రపర్చే ప్రాంతాల్లో ఉంచితే ఆర్థిక ఇబ్బందులు రావు.



ఔషధీపతియైన చంద్రుడికి ఒళ్లంతా మూలికలే ! 16కళలున్న చంద్రుడిలో 21 ఔషధీ పత్రాలను ఎంచుకుని గణపతి తనకు పూజ చేయమన్నాడు. గణపతికి 21 సంఖ్య ప్రియమైనది. అందుకే ఆయనను 21విధాల పత్రాలతో, 21విధములైన గరికలతో పూజించాలని ఆచారం విధించారు. 21 సంఖ్యలో కుడుములు, ఉండ్రా ళ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. మంగళవారం గణపతికి ఇష్టమైన రోజు. కుడిపైపు తొండము తిరిగిన వినాయకుడు శీఘ్ర ఫలదాయకుడు. విఘ్నేశ్వరుడు ఏక వింశతి వ్రతపూజలో గరికను ఎక్కువగా ఇష్టపడతాడు. కారణం గరిక భూమిలో విస్తరిస్తుంది. గరికతో గణేశుడని పూజిస్తే వంశాభివృద్ధి జరగుతుంది.

అథ ఏకవింశతి వ్రత పూజ

1. ఓం సుముఖాయ నమః - మాచీ పత్రం పూజయామి

మాచీపత్రం (మాచీప్రతి)



ఇది దద్దుర్లు, తలనొప్పి, వాతనొప్పులు, కళ్ల సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

2. ఓం గణాధిపాయ నమః - బృహతీపత్రం పూజయామి

బృహతీపత్రం (వాకుడాకు)



ఇది దగ్గు, జలుబు, జ్వరం, అజీర్తి, మూత్రవ్యాధులు, నేత్ర వ్యాధులు నయం చేయడానికి, దంత దావణానికి ఉపయోగపడుతుంది.

3. ఓం ఉమాపుత్రాయ నమః - బిల్వపత్రం పూజయామి

బిల్వపత్రం (మారేడు)



ఇది జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర వ్యాధులు, శరీర దుర్గంధం తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

4. ఓం గజాననాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి

దూర్వాయుగ్మం(గరిక)



ఇది గాయాలు, చర్మ వ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు సంబంధిత వ్యాధులు, ఉదర సంబంధిత వ్యాధులు, ఆర్శమొలల నివారణకు ఉపయోగపడుతుంది.

5. ఓం హరసూనవే నమః - దత్తూరపత్రం పూజయామి

దత్తూరపత్రం (ఉమ్మెత్త)



ఇది సెగ గడ్డలు, పైన వాపు, చర్మ వ్యాధులు, పేను కొరుకుడు, శరీర నొప్పులు, శ్వాసకోస వ్యాధులు, రుతు వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. ఇది విషయం కాబట్టి జాగ్రత్తగా ఉపయోగించాలి.

6. ఓం లంబోధరాయ నమః - బదరీపత్రం పూజయామి

బదరీపత్రం (రేగు)



ఇది జీర్ణకోశ వ్యాధులు, రక్త సంబంధ వ్యాధులు, చిన్న పిల్లల వ్యాధుల నివారణకు, రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

7.ఓం గుహాగ్రజాయ నమః - అపామార్గ పత్రం పూజయామి

అపామార్గపత్రం (ఉత్తరేణు)



ఇది దంత దావణానికి, పిప్పి పన్ను, చెవిపోటు, రక్తంకారడం, ఆర్శమొలలు, ఆణెలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్రపిండాల్లో రాళ్లు కరిగించడానికి ఉపయోగపడుతుంది.

8. ఓం గజకర్ణాయ నమః - తులసీపత్రం పూజయామి

తులసీపత్రం (తులసి)



ఇది దగ్గు, జలుబు, జ్వరం, చెవి పోటు, పన్నునొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం, గాయాలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ముఖ సౌందర్యం, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

9. ఓం ఏకదంతాయ నమః -చూతపత్రం పూజయామి


చూతపత్రం (మామిడి)



ఇది రక్త విరోచనాలు, చర్మ వ్యాధులు, ఇంటిలోని క్రిమికీటకాల నివారణకు ఉపయోగపడుతుంది.

10. ఓం వికటాయ నమః - కరవీరపత్రం పూజయామి

కరవీరపత్రం (గన్నేరు)



ఇది కణుతులు, తేలు కాటు, విష కీటకాల కాటు, దురద, కళ్ల సంబంధిత వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

11. ఓం భిన్న దంతాయ నమః - విష్ణు క్రాంత పత్రం పూజయామి

విష్ణుక్రాంతపత్రం (విష్ణు క్రాంత)



ఇది జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గించడానికి, జ్ఞాపకశక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

12. ఓం వటవే నమః - దాడిమీపత్రం పూజయామి

దాడిమీపత్రం (దానిమ్మ)



ఇది విరోచనాలు, అతిసారం, దగ్గు, కామెర్లు, ఆర్శ మొలలు, ముక్కు నుంచి రక్తం కారడం, కళ్ల కలకలు, గొంతునొప్పి, చర్మ వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

13. ఓం సర్వేశ్వరాయ నమః - దేవదారుపత్రం పూజయామి

దేవదారుపత్రం (దేవదారు)



ఇది అజీర్తి, పొట్ట సంబంధిత వ్యాధులు, కంటి సంబంధిత వ్యాధులు తగ్గించ డానికి ఉపయోగపడుతుంది.

14. ఓం ఫాలచంద్రాయ నమః - మరవకపత్రం పూజయామి

మరువకపత్రం (మరువం)



ఇది జీర్ణశక్తి పనితీరుని పెంచి ఆకలి పెంపొందించడానికి, జుట్టు రాలడం, చర్మ వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. సువాసనకు ఉపయోగపడుతుంది.

15. ఓం హిరంబాయ నమః - సింధు వారపత్రం పూజయామి

సింధువారపత్రం (వావిలి)



ఇది జ్వరం, తలనొప్పి, కాళ్ల నొప్పులు, గాయాలు, చెవిపోటు, చర్మ వ్యాధులు, మూర్ఛవ్యాధి, ప్రసవం తర్వాత వచ్చే ఇబ్బందులు తొలగించడానికి ఉపయో గపడుతుంది.

16. ఓం శూర్ప కర్ణాయ నమః - జాజీపత్రం పూజయామి

జాజీపత్రం (జాజి ఆకు)



ఇది వాతనొప్పులు, జీర్ణాశయం వ్యాధులు, మలాశయం వ్యాధులు, నోటిపూత, దుర్వాసన, కామెర్లు, చర్మ వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

17. ఓం సురాగ్రజాయ నమః - గండకీపత్రం పూజయామి

గండకీకపత్రం (దేవ కాంచనం)



ఇది మూర్ఛ వ్యాధి, కఫం, పొట్ట, సంబంధిత వ్యాధులు, నులిపురుగుల నివారణకు ఉపయోగపడుతుంది. దీని ఆకులు ఆహారంగా కూడా ఉపయోగిస్తారు.

18. ఓం ఇభవక్త్రాయ నమః - శమీపత్రం పూజయామి

శమీపత్రం (జమ్మి ఆకు)



ఇది కఫం, మూల వ్యాధి, కుష్ఠ వ్యాధి, అతిసారం, దంత వ్యాధులు నివారించడానికి ఉపయోగుపడుతుంది.

19. ఓం వినాయకాయ నమః - అశ్వర్థపత్రం పూజయామి

అశ్వత్థపత్రం (రావి ఆకు)



ఇది మల బద్ధకం, కామెర్లు, వాంతులు, మూత్ర వ్యాధులు, జ్వరం, నోటిపూత, చర్మ వ్యాధులు నివారించడానికి ఉపయోగపడుతుంది. జీర్ణశక్తిని మెరుగుపర్చడానికి, జ్ఞాపక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

20.ఓం సుర సేవితాయ నమః (అర్జునపత్రం పూజయామి)

అర్జునపత్రం (తెల్ల మద్ది)



ఇది చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, మలాశయ దోషాలు, గుండె జబ్బులు నివారించడానికి ఉపయోగపడుతుంది.

21.ఓం కపిలాయ నమః (అర్కపత్రం పూజయామి)

అర్కపత్రం (తెల్ల జిల్లేడు)



ఇది చర్మ వ్యాధులు, సెగ గడ్డలు, కోరింత దగ్గు, దంత శూల, విరోచనాలు, తిమ్మిర్లు, బోధకాలు, వ్రణములు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

వినాయక ఆకారం ఓంకారానికి సంకేతం



పర్యావరణ మిత్రుడు బొజ్జ గణపయ్య శరీరాకృతిపై ఎన్నో రకాల చర్చలు, అభిప్రాయాలు, తత్వార్థ వివరణలు, కథలు ప్రచారంలో ఉన్నాయి. వినాయకుడి ఆకారం దేవనాగరి లిపిలో 'ఓం' (ప్రణవం)ను పోలి ఉంటుందని చరిత్ర చెబుతుంది. ఓంకార రూపంలో రకరకాల ఆకృతుల్లో కొలువైన వినాయకుడి బొమ్మలు మనకు కనిపిస్తాయి. గణపయ్య శరీరం, వినియోగించే వాహనం, ఆయుధం అన్నీ ఒక్కో సంకేతాన్ని ఇస్తాయి.

1. **తొండం :** ఓంకారానికి సంకేతం
2. **తల :** జ్ఞానానికి, యోగానికి చిహ్నం
3. **శరీరం :** మాయకు, ప్రకృతికి నిదర్శనం
4. **చేతిలో పరుశువు :** అజ్ఞానాన్ని ఖంచడానికి
5. **చేతిలో పాశము :** విఘ్నాలు కట్టిపడేసే సాధనం
6. **విరిగిన దంతం :** త్యాగానికి సూచన
7. **మాల జ్ఞాన :** సముపార్జన సాధనం
8. **పెద్ద చెవులు :** మ్రెక్కులు వినే కరుణకు
9. **పొట్టపై నాగ బంధము :** శక్తికి, కుండలికి సంకేతం
10. **ఎలుక వాహనం :** అన్ని జీవులు పట్ల సమభావానికి నిదర్శనం

> **"గజాననం భూత గణాధిసేవితం కప్పిత జంబూఫల సారభక్షణం ఉమా సుతం శోకవినాశకారణం నమామి విఘ్నేశ్వర పాద పంకజం". ఇది మహాగణపతి పూజలో గణపతి ధ్యానశ్లోకం. గణపతికి వెలగ (కపిత్థ), నేరేడు(జంబూ) పండ్లు ఇష్టమని దీని అర్థం. అందుకే కార్యసిద్ధికి లక్ష్మీకటాక్షానికి చేసే గణపతి హోమాల్లో వెలగ పండు గుజ్జును వేస్తారు. వినాయక చవితినాడు కూడా గణపతికి సమర్పించే 21రకాల పండ్లలో వెలగ తప్పనిసరి. వెలగపండులేని వినాయక చవితిని ఊహించలేం. గణపతికి ప్రీతికరమైన వెలక్కాయలు పాలవెల్లి అలంకారం గానూ నైవేద్యంగానూ పెట్టడం అనాదిగా వస్తున్న ఆచారం. అయితే అంతకుమించిన ఔషధ గుణాలెన్నో అందులో దాగున్నాయి. అందుకే ఈ పూజా ఫలం... అమృత తుల్యం అంటుంటారు.**
>
> **- భూదాన్‌పోచంపల్లి**

పూజా ఫలం .. అమృత తుల్యం

ఉడ్ యాపిల్, మంకీ యాపిల్, కర్డ్ ఫ్రూట్.. ఇలా ఇంగ్లీష్‌లో చాలా పేర్లే ఉన్నాయి. ఏనుగులు వీటిని ఎంతో ఇష్టంగా తింటాయి. కాబట్టేనేమో ఎఫెంట్ యాపిల్ అనీ అంటారు. వినాయక చవితి మొదలుకుని వేసవి వరకూ ఇవి విరవిగా లభిస్తాయి. మిగిలిన పండ్ల మాదిరిగా కాకుండా కొబ్బరికాయలా దీన్ని కూడా పగుకొట్టి తినాల్సిందే.

వగరు రుచి !


'నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లు' అంటుంటారు. ఎందుకంటే బాగా వగరుగా ఉండే దీని గుజ్జు గొంతు దిగడం చాలాకష్టం. అయినప్పటికీ దీంతో చేసే పెరుగు పచ్చడి, పప్పుకూర రుచి చూడాల్సిందే. పండిన గుజ్జు అయితే మంచి వాసన వస్తూ తీపి పులుపు కలిపిన రుచితో ఉంటుంది. దీన్ని బెల్లం లేదా తేనె అద్దుకుని తింటారు. కొబ్బరిపాలు కలుపుకుని మలయాళీలు అల్పాహారంగా తింటారు. ఇండోనేషియన్లు, మిక్కిలి పండిపోతే జ్యూస్‌లూ, జామ్‌లూ చేస్తుంటారు. వేసవిలో నిమ్మకాయ షర్బత్‌లా ఈ జ్యూస్ దాహార్తిని తీరుస్తుంది.

పోషక భరితం

మిగిలిన పండ్లలో మాదిరిగానే ఇందులోనూ పోషకాలకు లోటు లేదు. 100గ్రా.. వెలగపండు గుజ్జు నుంచి 140 క్యాలరీలు వస్తాయి. 31గ్రా. పిండిపదార్థాలు, 2గ్రా.. ప్రోటీన్లు, బీటా కెరోటిన్, థైమీన్, రిబోఫ్లోవిన్, నియాసిస్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, ఆక్సాలిక్, మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే ఇది అనేక వ్యాధుల నివారణలో ఔషధంగా పనిచేస్తుంది. ఆయుర్వేద వైద్యంలో వాంతులు, విరేచనాలు, జ్వరం, మలబద్దకం వంటి వ్యా ధులకు ఈ పండే మంచి మందు. వాస్కోడిగామా బృందందకారి కలరా, డయేరియాలతో బాధపడుతుంటే ఈ పండ్ల గుజ్జునే మందుగా ఇచ్చారట.



ఔషధాల వెలగపండు



- వెలగపండు గుజ్జు జీర్ణశక్తికి ఎంతో మంచిది. రక్తహీనత లేకుండా చేస్తుంది. గుజ్జుతో చేసిన జ్యూస్‌ను 50మి.గ్రా.. తీసుకుని గోరువెచ్చని నీళ్లలో కలిపి తాగితే రక్తశుద్ధికీ మంచిదే.
- ఆగకుండా ఎక్కిళ్లు వస్తుంటే ఈ పండు జ్యూస్ తాగిస్తే తగ్గుతాయి.
- అలసట, నీరసం ఆవహించినప్పుడు గుజ్జులో కాస్త బెల్లం కలిపి తింటే శక్తి వస్తుంది.
- మూత్రపిండాల సమస్యతో బాధపడేవారు తరుచూ ఈ పండ్లు తింటే సమస్యలు తగ్గుముఖం పడుతాయి. రాళ్లు కూడా తొలగిపోతాయి.
- బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉండటం వల్ల కాలేయ సమస్యలను నివారిస్తుంది. హృద్రోగులకూ మంచిటానిక్‌లా పనిచేస్తుంది.
- స్త్రీలు ఈ పండ్ల గుజ్జు క్రమం తప్పకుండా తినడం వల్ల రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు దరిచేరవు.
- వెలగపండు గుజ్జు వీర్యవృద్ధికి తోడ్పడుతుంది. ఈ పండుకి 21రకాల బ్యాక్టీరియాతో పోరాడే శక్తి ఉంది. నోటిపుండ్లను తగ్గిస్తుంది. పొట్టలో పేరుకున్న గ్యాస్‌నీ తొలగిస్తుంది. నరాలకు ఉత్తేజాన్నీ, శక్తిని ఇస్తుంది.

పండే కాదు : పండే కాదు.. ఈ చెట్టు బెరడూ, పూలూ, వేళ్లు, ఆకులూ అన్నీ ఔషధ భరితమే. కానీ, వినాయకుడికి ఎంతో ప్రీతికరమైన వెలక్కాయని కేవలం పూజాఫలంగా చూస్తామే తప్ప అమృత తుల్యమైన దాని ఔషధ గుణాల్ని అంతగా పట్టించుకోం. ఆహారంలో భాగంగా చేసుకోవడానికి ప్రయత్నించం. అందుకే ఇవి చవితి సమయంలో మాత్రమే మార్కెట్లో సందడి చేస్తుంటాయి. కానీ, వేసవి వరకూ దొరుకుతూనే ఉంటాయి. మరి ఇప్పటికైనా ఈ చెట్లను చేను గట్లపై బీడు పొలాల్లోనూ వేద్దాం.. వెలగపండ్ల రుచుల్నీ ఆస్వాదిద్దాం !

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వానిమిర్ డుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. **'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.థక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్

38. **2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. **2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?**
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. **2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?**
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. **2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?**
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి
2) ఎ	8) డి	14) ఎ
3) డి	9) బి	15) బి
4) ఎ	10) ఎ	16) బి
5) సి	11) ఎ	17) ఎ
6) బి	12) ఎ	18) బి

19) ఎ	27) ఎ	35) సి
20) సి	28) బి	36) బి
21) డి	29) బి	37) డి
22) ఎ	30) ఎ	38) సి
23) సి	31) బి	39) బి
24) బి	32) సి	40) ఎ
25) డి	33) డి	41) డి
26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: w w

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: w w

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూపిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణీ అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌడక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌడక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1

వయసు: 21 ఏళ్లు

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి

దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31

చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016

వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 23

పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1

అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5

వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010

వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.

వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000

ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29

వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016

వెబ్‌సైట్: www.ncert.nic.in

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?


నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను

జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను

గుడిలో ఉన్నా కానీ బడిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు

జంబ్లింగ్ వర్డ్స్ :

1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20
అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40

Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00
TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25
Cine Planet - కొంపల్లి 10.30,1.20,7.40,10.20
దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,10.20
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25
- మూసాపేట్ 11.00,2.45,6.45
ASIAN - కూకట్‌పల్లి 10.40,4.35,7.35,10.20

ASIAN - అత్తాపూర్ 10.30,1.25,4.35,7.00,10.30
రాధికా - కాప్రా 10.50,4.30,10.30
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15
ఎ/సి - చింతల్ 11.30,6.30,9.30
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.10,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.35,4.35,10.30
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 11.30,3.00,6.30,9.30

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.45AM, 7.30PM
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఒక్క రోజు మాత్రమే:

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదుర్‌పుర 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కిషోర్ 70 ఎ/సి - సూర్యాపేట్
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ
మనోజ్ ఎ/సి - దేవరకొండ
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి

కేజేఆర్ ఎ/సి - భువనగిరి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ల ప్యాలెస్ - చర్ల

వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - తాండూర్
అశోకా - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్

రాజాశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

రేపే బ్రహ్మాండమైన విడుదల



వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

INDIRA **రామకృష్ణ** ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

PRASADS 10.00,3.15,5.45,11.00
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX 10.00,12.50,7.25,10.30
INOX 10.00,12.45,7.45,10.30
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI సికింద్రాబాద్ - 11.00,7.40,10.30
Cine Planet కొంపల్లి - 1.40,10.30

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఉప్పల్ - 1.50,7.40PM
మూసాపేట్ - 6.20PM
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN అత్తాపూర్ - 10.30,7.45PM
ASIAN ఎ/సి -కాప్రా - 10.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown మియాపూర్ - 11.30,9.15PM
MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.45PM
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDIRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్సోమ్నియా ఎ/సి - ఖైరతాబాద్ 12.00,7.00,10.00
యాకుత్ మహల్ ఎ/సి - యాకుత్‌పుర 11.00,2.00,6.00,9.00

ఎస్2 సినీమాస్ - వరంగల్
శ్రీగణేష్ - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ

మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
ఎస్ఎన్‌టి - రాయచూర్

అమర్ ఎ/సి - భల్కి
అమర్ ఎ/సి - గంగావతి
వెంకటేశ్వర - భసవకళ్యాణి

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE



దుస్తులు అందజేస్తున్న సర్పంచ్

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మునుగోడు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని కచ్చలపురం గ్రామ సర్పంచ్ గురిజె రామచంద్రం పేర్కొన్నారు. మండలంలోని కచ్చలపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులతో పాటు గ్రామస్థుడు నాగం మధుసూదన్‌రెడ్డి, హెచ్ఎం ముచ్చపోతుల నటరాజులు విద్యార్థులకు అందజేసిన షూలను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పెద్దమామిడి రంజాన్, వైస్‌చైర్మన్ ఏర్పుల రేణుక, దాం నర్సింహ, మందుగ నరేష్, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

దేవరకొండలో గణేష్ నవరాత్రుల సందడి

● మండపాల ఏర్పాటులో నిమగ్నమైన నిర్వాహకులు

● మట్టి వినాయకులకు పెరుగుతున్న ఆదరణ

దేవరకొండ టౌన్ : గణపతి నవరాత్రి ఉత్సవాలకు పట్టణంలో సందడ మొదలైంది. వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని పలు కాలనీల్లో ఉత్సవ కమిటీలు ఏర్పడి మండపాల నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. ఆకర్షణీయమైన గణపతి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల విగ్రహాలను నెలకొల్పేందుకు మండపాల నిర్వాహకులు ఆసక్తి కనబర్చుతున్నారు. తొమ్మిదిరోజుల పాటు జరగనున్న గణేష్ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. దేవరకొండ పట్టణంతో పాటు డివిజన్‌లోని పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పండుగ వాతావరణం నెలకొంది. వినాయకచవితి కావడంతో విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తుగా సన్నాహాలు చేసే ప్రక్రియలో నిర్వాహకులు నిమగ్నమై మండపాలు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహాలను హైదరాబాద్ నుంచి కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకొస్తున్నారు. దేవరకొండ పట్టణంలో 70 వినాయక విగ్రహాల వరకు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నద్ధమవుతున్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం వినాయక విగ్రహాలకు అధిక ధర పలుకుతున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు.

మట్టి వినాయకులకు పెరుగుతున్న ఆదరణ : మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణానికి మేలు చేయాలని విస్తృతంగా ప్రచారం జరుగుతుండడంతో దేవరకొండలో మట్టి విగ్రహాల కొనుగోలుకు ఆదరణ పెరుగుతుంది. గుంటూరు జిల్లా నుంచి వ్యాపారులు దేవరకొండకు తీసుకువచ్చి అమ్ముకాలు నిర్వహిస్తున్నారు. మట్టి వినాయకులను నిమజ్జన సమయంలో చెరువులో వేసినప్పటికీ ఎలాంటి ప్రమాదం ఉండక పోవడంతో మట్టి వినాయకులు కొనుగోలు చేసేందుకు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. దీంతో మట్టి వినాయకులకు గిరాకీ పెరిగిందని వ్యాపారి శ్రీనివాస్ తెలిపారు.







దేవరకొండలో విక్రయాలకు సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

చండూరు: జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని శాఖ నియోజకవర్గ అధ్యక్షుడు కంచర్ల అంజయ్య అన్నారు. బుధవారం మండల నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. అధ్యక్షుడిగా బొడ్డు సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా గంట శ్రీనివాసులుతో పాటు ఎనిమిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మునుకుంట్ల గాలయ్య, రాపోలు ప్రభాకర్ పాల్గొన్నారు.



మల్లేష్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న పల్లె రవికుమార్

పరిమళించిన బాల్య స్నేహం

● స్నేహితుడి మృతి చెందగా కుటుంబానికి చేయూత

● పిల్లల చదువు, పెళ్లికి అండగా ఉంటానని హామీ

● మానవత్వం చాటిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర నేత

మునుగోడు రూరల్ : ఇద్దరూ బాల్య స్నేహితులు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఇద్దరిలో ఒకరిని విధి దూరం చేసింది. దీంతో మరో స్నేహితుడు విలవిలలాడిపోయారు. కన్నీటిని దిగమింగుకుని స్నేహితుడి స్వగ్రామానికి వచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందించారు. ఇద్దరు పిల్లలకు ఉన్నత చదువులు చదివిస్తానని, అమ్మాయికి పెళ్లికి అండగా ఉంటానిని హామీ ఇచ్చారు. స్నేహ పరిమళాన్ని చాటారు. ఇద్దరి స్నేహబంధాన్ని చేసి గ్రామస్థులు చలించిపోయారు.

తెలంగాణ గుడిసె వాసుల సంఘం రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేష్(45), టీయూడబ్ల్యూజే రాష్ట్రఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్ బాల్య స్నేహితులు. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మల్లేష్ మంగళవారం రాత్రి మృతిచెందాడు. మల్లేష్ మృతితో రవి చలించిపోయారు. మల్లేష్ స్వగ్రామమైన మునుగోడు మండలం గూడపూర్‌కు వచ్చి పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం మిత్రుడి అంతిమ యాత్రకు రూ.25వేల నగదును మల్లేష్ కుటుంబసభ్యులకు అందజేశారు. మల్లేష్ కుమార్తెను, కుమారుడని ఉన్నత చదువులు చదివిస్తానన్నారు. కుమార్తె పెళ్లికి తనవంతు సాయం చేస్తానన్నారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలబడతానన్నారు. స్నేహానికి ఇచ్చిన విలువను చేసి గూడపూర్ గ్రామస్థులు రవిని అభినందించారు. తెలంగాణ డోలు దెబ్బ నాయకుడు మాల్గ యాదయ్య, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలకుర్ల రాజుగౌడ్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పి.మల్లేష్, సర్పంచ్ పందుల నర్సింహ, గూడపూర్ సర్పంచ్ దేశిడి యాదయ్యగౌడ్, చెర్కు లింగంగౌడ్ పాల్గొని మల్లేష్ మృతదేహానికి నివాళులర్పించారు. మల్లేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వీటీనగర్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

● కోడెదూడలను తరలిస్తున్న రెండు డీసీఎంల పట్టివేత ● నలుగురిపై కేసులు నమోదు

చింతపల్లి : చింతపల్లి మండలంలోని వీటీ నగర్‌లో పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. వీటీనగర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చందంపేట, కొండమల్లేపల్లిల నుంచి హైదరాబాద్‌కు కోడెదూడలను తరలిస్తున్న రెండు డీసీఎంలను పట్టుకున్నారు. వీటిలో ఒక డీసీఎంలో 20, మరో డీసీఎంలో 19 కోడెదూడలు ఉన్నాయి. మొత్తం 39 కోడెదూడలను హైదరాబాద్‌లోని ఓ గోశాలకు తరలించినట్లు నాంపల్లి సీఐ ఎ.బాలగంగిరెడ్డి తెలిపారు. అక్రమంగా కోడెదూడలను తరలిస్తున్న నలుగురు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. తనిఖీలతో చింతపల్లి ఎస్ఐ ఎం.నాగభూషణ్‌రావు, ఏఎస్ఐ ఎండి జహంగీర్, సిబ్బంది డి.వెంకటేశ్వర్లు, గిరిబాబు, బిద్రి, అశోక్ తదితరులు చేశారు.

భూతగాదాలో తండ్రీకొడుకులకు తీవ్రగాయాలు

చండూరు: భూతగాదాల కారణంగా తండ్రీ, కొడుకులకు తీవ్రగాయాలైన సంఘటన బుధవారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అంగడిపేట గ్రామానికి చెందిన గండు లింగస్వామి, యాలాద్రిలు తండ్రీ, కొడుకులు. వీరికి ఇదే గ్రామానికి చెందిన పెదగోని శంకరయ్య మధ్య గత కొద్దినెలలుగా భూతగాదాలు జరుగుతున్నాయి. మంగళవారం శంకరయ్య కుటుంబసభ్యులు లింగస్వామి, యాలాద్రిలపైన మారణాయుధాలతో దాడి చేశారు. దాంతో లింగస్వామి, యాలాద్రిలకు తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరువురి తలలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మునుగోడు: మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుంట్లోగూరి గూడెంకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు జంగిలి విజయ్‌కుమార్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులను బుధవారం జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్ కలిశారు. కుటుంబసభ్యులను పరామర్శించి విజయ్‌కుమార్ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట లింగంగౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

ఆడపిల్లను భారంగా చూడొద్దు : ఎమ్మెల్యే

డిండి: ఆడపిల్లలను భారంగా భావించరాదని ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం డిండి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆడపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆసరాగా ఉందని ఆయన తెలిపారు. మండల పరిధిలోని 47మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమ్మ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ రవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ఎంపీపీ తుమ్మల నీతూ, అల్లావుద్దీన్, రాంకిరణ్, వెంకటేశ్వరరావు, గుర్రం రాములు, కృష్ణయ్య, తండు శ్రీనయ్య, తిరుపతయ్య ఉన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

డిండి: జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం బుధవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు ద్రోణాచారి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం నిబద్ధతో పని చేసేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శి ద్రోణాచారి, గోపాల్, జనార్దన్‌రాజు, రేపల్లె వెంకటయ్య, ఎన్ఎస్ చారి, ఒర్సు అంజయ్య, లింగయ్య, ఉడత అంజయ్య, దామోదరా చారి, బయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామంలో యాదవ కులస్థులు పెద్దమ్మ, పెద్దిరాజుల బోనాలోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవులు బోనాలను అందంగా అలంకరించి అమ్మవారికి సమర్పించారు. - మునుగోడు రూరల్

ప్రశాంతంగా నవరాత్రులను నిర్వహించుకోండి: ఎస్‌ఐ

నార్కట్‌పల్లి: వినాయక నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నార్కట్‌పల్లి ఎస్‌ఐ కే.గోవర్ధన్ సూచించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవ నిర్వాహకులతో శాంతిసంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడారు. మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలు పాటించాలన్నారు. పెద్ద శబ్దాలతో ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఈ సమావేశంలో నార్కట్‌పల్లి సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, ఏఎస్‌ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడానికి నిధులేవీ?

●ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నాం ●సర్వసభ్య సమావేశంలో ఓ ఎంపీటీసీ ఆవేదన
●శ్రుతి కలిపిన తోటి సభ్యులు ●అభివృద్ధిపై ప్రజాప్రతినిధుల నైరాశ్యం



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేగట్టె

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం పలువురు ప్రజా ప్రతినిధుల వైరాగ్యానికి వేదికగా మారింది. ఈ సభలో చిన్నతుమ్మలగూడెం ఎంపీటీసీ సభ్యుడు దాసరి కృష్ణయ్య మాట్లాడుతూ ఎంపీటీసీగా మూడున్నరేళ్ల కాలంలో కేవలం లక్ష రూపాయల అభివృద్ధి పనులే చేశానని, ప్రజల్లోకి వెళ్లాంటే ఇబ్బందిగా ఉందని ఆవేదన వెలిబుచ్చారు. దీంతో పలువురు ప్రజాప్రతినిధులు ఆయనతో శ్రుతి కలిపారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా ప్రోటోకాల్ పాటించడం లేదని, అధికారులు కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ఎంపీపీ రేగట్టె మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు రాలేదని, రాబోయే రోజుల్లో వస్తాయని ఆశిద్దామని సర్ది చెప్పారు. నిధుల లేమి కారణంగా సమావేశం కూడా చప్పగా సాగింది. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పుల్లెంల పద్మ ఎంపీడీవో సురేశ్, తహసీల్దార్ విజయలక్ష్మి, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సహ చట్టం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నార్కట్‌పల్లి: నల్లగొండ టౌన్‌హాల్‌లో ఈ నెల 28న సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సహచట్టంపై అవగాహన సదస్సు వాల్‌పోస్టర్‌ను ఎస్‌ఐ కే.గోవర్ధన్ బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నకిరేకల్: కాంటిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలను ఉధృతం చేయాలని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డిలు పిలుపునిచ్చారు. పట్టణంలో బుధవారం జరిగిన టీయూటీఎఫ్ సమావేశంలో మాట్లాడారు.

నార్కట్‌పల్లి డిపో మెకానిక్‌లకు ఉత్తమ అవార్డులు


ఆర్టీసీ ఎండీ, చైర్మన్ నుంచి అవార్డులు అందుకుంటున్న మెకానిక్‌లు

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన 9 మంది (రుద్రోజు శేఖర్, ఎండీ యాసీన్‌అలి, బెల్లి సత్తయ్య, ఎస్.లింగయ్య, బిక్షమయ్య, ఎం.వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ వీరాచారి, బండారు శ్రీనివాస్, వీ.శ్రీనివాస్)లకు ఉత్తమ మెకానిక్ అవార్డులు లభించాయి. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలోఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎండీ జీవీ రమణారావు, అశోక్ లేలాండ్ మోటార్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ గుప్తలు అవార్డులతో పాటు ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఆర్టీసీకి బస్సులు సరఫరా చేసే అశోక్ లేలాండ్ బస్సులను కాలపరిమితి (5 లక్షల కి.మీ) వరకు ఇంజన్‌ను, ఇతర విడి భాగాలను మార్చకుండా నడిపించడంలో తమ ప్రతిభను చాటినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. తమ మెకానిక్‌లకు అవార్డు రావడంపై డీఎం పీ.చంద్రకాంత్, సిబ్బంది హర్షం వెలిబుచ్చారు.

'రీడిజైన్లతో ప్రజాధనం దుర్వినియోగం'


నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న చిరుమర్తి లింగయ్య

చిట్యాల: ప్రాజెక్టుల రీడిజైన్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. మండలంలోని వెలిమినేడుకు చెందిన టీఆర్ఎస్ నాయకులు బుధవారం చిట్యాలలో ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేకవిధానాలతో ప్రజలు విసిగివేసారి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ. 15లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, జడల ఆది మల్లయ్య, సాగర్ల గోవర్ధన్, చిన్న మల్లయ్య, వెలిమినేడు ఉప సర్పంచ్ కొంపల్లి వెంకట్‌రెడ్డి, బొంతల అంజిరెడ్డి, చీమల వీరేశంలు పాల్గొన్నారు.

కట్టంగూరు: మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు జానీపాషా, గౌస్, బొడ్డుపల్లి లింగస్వామి, పాలడుగు బాబు, హరికృష్ణతోపాటు మరికొందరు బుధవారం కట్టంగూరులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, నర్సింహ యాదవ్, ఆర్. సాగర్, పోగుల నర్సింహ ప్రసాద్, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ చింత వెంకట నర్సయ్య, పలనాటి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిక

కట్టంగూరు: మండలలోని పిట్టంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సురిగి మధు, లెంకల సందీప్‌రెడ్డితో పాటు మరికొందరు బుధవారం టీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా లింగస్వామి, ఏడుకొండలు, దానయ్య, సాయిలు, టేకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

శాలిగౌరారం: పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి విగ్రహాలను పూజించాలని మండల తహసీల్దార్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి కోరారు.. బుధవారం విలేకరులతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని, ప్రశాంత వాతావరణం గణేశ్ నవరాత్రులు నిర్వహించుకోవాలని కోరారు.

●ముస్లింలకు బీసీ-ఈ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలకు బీసీ-ఈ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని డీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ యూసుఫ్‌జాని విమర్శించారు. బుధవారం కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడా రు. ఎండీ, ఎస్‌డి, ఎంఎ, మహ్మద్, సయ్యద్, మహ్మద్ అబ్దుల్ తదితర ఇంటి పేర్లు ఉన్న వారికి బీసీ-ఈ కుల ధ్రువీకరణపత్రాలు ఇచ్చేలా ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వు లను అధికారులు పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు.

●నేడు ఉపాధిహామీ ఓపెన్ ఫోరం

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో గత ఏడాది కాలంగా నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనులపై గురువారం మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఈజీఎస్ ఏపీవో రమణయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ఈ ఓపెన్ ఫోరంకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

●కూలీలందరికీ పని కల్పించాలి: ఎంపీపీ మంజుల

కేతేపల్లి: జాబ్‌కార్డు కలిగి ఉన్న కూలీలందరికీ పని కల్పించాలని కేతేపల్లి ఎంపీపీ గుత్తా మంజుల కోరారు. మండలంలోని కొర్లపహాడ్‌లో బుధవారం నిర్వహించిన ఈజీఎస్ గ్రామసభలో ఉపాధి హామీ పని కార్డులను ఆమె పంపిణీ చేసి చేశారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో రమణయ్య, సిబ్బంది నరేష్, అశ్వని, ఈసీ లక్ష్మి, రాములు పాల్గొన్నారు.

●చైనా వస్తువులను బహిష్కరించాలి: వేంకటేశ్వర్లు



నకిరేకల్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

నకిరేకల్: చైనా వస్తువలును బహిష్కరించాలని ఆర్ఎస్ఎస్ నకిరేకల్ ఖండ కార్యదర్శి వెలమకంటి వెంకటేశ్వర్లు కోరారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విదేశాల వస్తువులను బహిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని శివశివాని పాఠశాల విద్యార్థులు విదేశీ వస్తువులు బహిష్కరించాలని కోరుతూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించి మెయిన్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాధు మహేశ్వర్, సాధు దామేశ్వర్, సీత, రామకృష్ణ, సాగర్, శంకర్, పద్మ, కృష్ణ, అభిమన్యు, అలీ, లీల, రుద్ర తదితరులు పాల్గొన్నారు.

●'సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం అగ్రగామి'


శాలిగౌరారంలో విలేకరులతో మాట్లాడుతున్న సామేల్

శాలిగౌరారం: ప్రజా సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం బంగారు తెలంగాణ కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం రైతులకు పండుగగా మారిందన్నారు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నందున వ్యవసాయం పండుగగా మారిందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు చామల సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బాకి వెంకన్న, నాయకులు జి.యాదగిరి, తుడిమిడి సర్పంచ్ బి.చంద్రయ్య, జి.జయప్రకాష్, పి.రమేష్, జి.వీరయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - నేను రాజు నేనే మంత్రి
-వెంకటేశ్వర - జయ జానకి నాయక

చిట్యాల

సుజన - ఫిదా

నియోజకవర్గ బీజేపీ కన్వీనర్‌గా మండల వెంకన్న


వెంకన్నకు నియామక పత్రం అందజేస్తున్న నూకల నర్సింహారెడ్డి

కట్టంగూరు: నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్‌గా మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన మండల వెంకన్నను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రతిని జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి బుధవారం నల్లగొండలో వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేస్తానన్నారు.

టీమాస్ నాయకులకు ఘన స్వాగతం

చిట్యాల: టీమాస్ ఆవిర్భావ సభకు నల్లగొండకు వెళ్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు ప్రభంజన్ యాదవ్, జాన్‌వెస్లీ, నెల్లల బాలకృష్ణలకు బుధవారం చిట్యాలలో స్థానిక టీమాస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం చిట్యాలలో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాడాలని స్థానిక నాయకులు రాష్ట్ర నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, శీల రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్: మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని శ్రీసాయి టెక్నో పాఠశాల కరెస్పాండెంట్ కందాల శ్రీనివాసాచారి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం పాఠశాలలో మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పీఓపీ, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు జీవరాశులకు హాని కలిగిస్తాయన్నారు. పర్యావకరణ పరిరక్షణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో మట్టి విగ్రహాలు తయారు చేయించి పరిసర ప్రాంత ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, నవ్య, సత్యవతి, వరలక్ష్మి, స్వాతి, విజయ, ప్రవీణ, రేణుక, పుష్పమ్మ, హలీమ, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల మేళా

గుర్రంపోడ్: మట్టి వినాయక విగ్రహాల మేళాను మండలంలోని పిట్టలగూడెం ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల స్థాయి విద్యార్థులు మట్టితో వివిధ ఆకృతుల్లో తయారు చేసిన విగ్రహాలను ప్రదర్శించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయక విగ్రహాలు మేలని పిట్టల గూడెం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం హిమాజ అన్నారు. పీవోపీతో తయారుచేసిన విగ్రహాలను వాడొద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలె సుజాత వెంకటేశ్వర్లు, పీఆర్టీయూ నాయకులు సదానంద్, నాపంల్లి శ్రీనివాసు, యుగేందర్ పాల్గొన్నారు.

తప్పక అనుమతులు పొందాలి : ఎస్ఐ


ఎస్ఐ గౌరునాయుడు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీ, పైలాన్ కాలనీలల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పక అనుమతులు తీసుకోవాలని సాగర్ ఎస్ఐ గౌరునాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేషన్‌లో అప్లికేషన్ ఫారం నింపిన వారికి మాత్రమే విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తామని ఆయన తెలిపారు. డీజేలకు ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు.

సెమిస్టర్ విధానానికి ఏఓయూ శ్రీకారం

మిర్యాలగూడ టౌన్: విజ్ఞానంతో పాటు, ఉపాధి అవకాశాల్ని అందిపుచ్చుకునేలా విద్యార్థులను ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ(ఏఓయూ) ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్) గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు సీబీసీఎస్ కిందనే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలని ఆయన సూచించారు. గతంలోలా కాకుండా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బి.ఏ, బి.కాం, బిఎస్సీ, సబ్జెక్టుల్ని ఎంచుకోవాలన్నారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు సిలబస్ భారం తగ్గుతుందని, ఏడాదికి బదులుగా ఆరునెలలకొకసారి పరీక్షలకు హాజరై ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీనిద్వారా లోతుగా అధ్యయనం చేసే అవకాశముందన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో చదువుకున్న విద్యార్థులు ఏ విషయంలోనూ తక్కువ కాదని నిరూపించేలా విద్యార్థులకు భోదన సాగించాలని కౌన్సిలర్లను కోరారు.

బ్యాంకు మేనేజర్‌ను నియమించాలి


బ్యాంకు అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హాలియా: హాలియా ఎస్‌బీఐ బ్యాంక్‌లో మేనేజర్‌ను నియమించాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ మాట్లాడుతూ హాలియా ఎస్‌బీఐ బ్యాంకుకు మేనేజర్ లేక ఐదు మాసాలు కావస్తుందని, దీంతో ఖాతాదారులు, రైతులు రుణాలు తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా బ్యాంక్ జిల్లా అధికారులు స్పందించి మేనేజర్‌ను నియమించాలని కోరారు. అనంతరం బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, పిల్లి వెంకట్, ఫయాజ్, హరి, రవి, మస్తాన్, మహేష్, హారిక పాల్గొన్నారు.

పింఛన్ తీసుకోవడం ఉద్యోగి హక్కు

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వం శాఖల్లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగి శేషజీవితాన్ని గడిపేందుకు ప్రభుత్వం నుంచి పింఛన్ పొందడం ఉద్యోగి హక్కు అని ఉపాధ్యాయ సంఘాల పోరాటసమితి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పెరుమాళ్ల వెంకటేశం, బక్కా శ్రీనివాసచారి అన్నారు. బుధవారం స్థానికంగా జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1ని పింఛన్ విద్రోహదినంగా జరుపుకోవాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అనంతరం పింఛన్‌విద్రోహదినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగులు అంజయ్య, చినవెంకన్న, భోజ్యానాయక్, బాలరాజు, అంజిబాబు, మహిమూద్‌అలీ, శ్రీనివాసరావు, సైదులు, జానకిరాములు, శివశంకర్ పాల్గొన్నారు.

టీడీపీ నేత మంగ్యానాయక్‌కు గాయాలు

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని ఈదులగూడ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ జిల్లా నాయకుడు, మాజీ మునిసిపల్ ఛైర్మన్ దిరావత్ మంగ్యానాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. తన ద్విచక్రవాహనంపై ఈదులగూడ వైపు వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో మంగ్యానాయక్ తలకు బలమైన గాయమైంది. స్థానిక ఆస్పత్రిలో చికిత్స జరిపిన అనంతరం పరిస్థితి విషమయంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ఆర్‌ఎంపీల సమావేశం

దామరచర్ల: ఆర్‌ఎంపీ వైద్యుల మండలస్థాయి సమావేశం బుధవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు చందాల సదానందం అధ్యక్షత జరిగింది. సమావేశంలో జిల్లా కన్వీనర్, కోకన్వీనర్ దోరేపల్లి మల్సూర్, జానిమియాలు మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రావటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కోటయ్య, శివయ్య, నాగేశ్వరరావు, కిరణ్, రవి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిర్యాలగూడ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం రాంచంద్రాగూడెంలోని మసీద్‌లో నిర్వహించిన మసీద్-ఈ-కరీమ్‌లా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసిందన్నారు అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ మగ్దుం పాషా, కౌన్సిలర్లు మాజీత్, జానీ, రమేష్ నాయక్, మౌలానా, ఫహీముద్దీన్, షకీర్, ఖాలీత్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి దొరకడం ప్రజల అదృష్టం : తిప్పన


సమావేశంలో మాట్లాడుతున్న విజయసింహారెడ్డి

మిర్యాలగూడ: కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి దొరకడం తెలంగాణ ప్రజల అదృష్టమని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుకు సుదీర్ఘ కాలం జరిగిన పోరాటానికి నేతృత్వం వహించిన కేసీఆర్ తెలంగాణను సాధించి చరిత్రలో నిలచారన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు అహర్నిషలు కృషిచేస్తున్నారని కొనియాడారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరి బాలు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, మేడ హన్మంత్‌రెడ్డి, చౌగాని భిక్షం, సురేందర్ పాల్గొన్నారు.

రైతులు సంతోషంగా ఉంటేనే దేశం బాగుపడుతుంది

మిర్యాలగూడ టౌన్: రైతులు సంతోషంగా ఉంటేనే దేశం బాగుపడుతుందని బీజేపీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి అన్నారు. రైతురాజ్యం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో కూరగాయలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నక్క రవిబాబు, శ్యామ్ పాల్గొన్నారు.

రిటైర్డ్ స్టెనో అనుమానాస్పద మృతి

మిర్యాలగూడ అర్బన్: రిటైర్డ్ స్టెనో త్రిపురారి నర్సింహమూర్తి(77) స్థానిక విశ్వనాథలాడ్జిలో అనుమాన స్పదంగా మృతి చెందారు. ఈయన చాలా కాలంపాటు మిర్యాలూడకోర్టులో స్టెనోగా విధులు నిర్వర్తించారు. జనగాంకు చెందిన ఆయన వ్యక్తిగత పనికోసం రెండు రోజుల క్రితం మిర్యాలగూడకు వచ్చారు.. రాత్రిబస కోసం లాడ్జిగదిని అద్దెకు తీసుకొని ఉంటున్నారు.. వచ్చిన పనిపూర్తికాక పోవడంతో మంగళవారం రాత్రి బసచేసేందుకు లాడ్జికి వచ్చారు. లాడ్జి సిబ్బంది బుధవారం గదిలోకి వెళ్లి చూడగా నర్సింహమూర్తి మృతి చెంది ఉండటాన్ని గమనించి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు అనారోగ్యంతో మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం

హాలియా: మండల స్థాయి క్రీడత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మండల విద్యాధికారి తరి రాము, జెడ్‌పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి బహుమతులను అందజేశా రు. ఈ క్రీడా పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో మొదటి బహుమతి నిర్మల ఉన్నత పాఠశాల, జెడ్‌పీహెచ్‌ఎస్ హాలియా గెలుపొందగా బాలికల విభాగంలో మొదటి బహుమతి నిర్మల పాఠశాల, రెండో బహుమతి అక్షయ హైస్కూల్, అండర్-14 బాలుర విభాగంలో మొదటి బహుమతి హాలియా పబ్లిక్ స్కూల్, రెండో బహుమతి కృష్ణవేణి పాఠశాల, అండర్-14 బాలికల విభాగంలో మొదటి బహుమతి ఆకాంక్ష హైస్కూల్, రెండవ బహుమతి జెడ్‌పీహెచ్‌ఎస్ యాచారం గెలుపొందాయి. కార్యక్రమంలో పీడీ రవి, పీఈటీలు డొమినిక్, సుధాకర్, శ్యామల, యడవల్లి రాంబాబు, రమేష్, పరమేష్, శ్రీను, చంద్రశేఖర్, నరేష్, రవి, కోటేష్, రాజేష్, సాయిరాంరెడ్డి, రాము పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు ఇద్దమ్మ మృతి



మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని ఈదులగూడకు చెందిన పేర్ల ఇద్దమ్మ (110) బుధవారం మృతి చెందారు. గత కొద్దినెలలుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచినట్లు ఇద్దమ్మ కుమారుడు పేర్ల వెంకన్న తెలిపారు. అమె మృతి పట్ల స్థానికులు, రాజకీయనాయకులు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు.

పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి : కలెక్టర్


అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ, కలెక్టర్

వేములపల్లి: వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చేపట్టే గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాల్లో పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సూచించారు. బుధవారం మండలంలోని వేములపల్లి ఊరచెరువును ఎస్పీ ప్రకాశ్‌రెడ్డితో కలిసి పరిశీలించి మాట్లాడారు. విగ్రహాల నిమజ్జనానికి రెవెన్యూ, ఐబీ, పోలీస్, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో కావల్సిన ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించాలన్నారు. విగ్రహాల నిమజ్జన సమయంలో ఆయా ప్రదేశాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసి వైద్యసిబ్బందిని, 108ను, చెరువులో ఒక బోట్‌ను, ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనలను విడతలవారీగా చేపడుతూ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రుల ఉత్సవా లు ముగిసేలాగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాంగోపాల్‌రావు, ఐబీడీఈ మురళీ, తహసీల్దార్లు దేశ్యానాయక్, మాలి కృష్ణారెడ్డి, ఐబీఏఈ జనార్ధన్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00


అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
కాప్రా 10.30,1.25,7.25,10.30
దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
AMEERPET 10.10,4.00,7.10,10.20
SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ఇయ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
షెహెన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00



PRASADS 1.00,3.30,8.15,10.45
PVR 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR 11.10,1.50,5.00,7.35,10.50
INOX 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
Cinemas AMEERPET ఎ/సి - 11.00,1.50,7.40
Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - 11.00,2.20,7.55,10.45
Cinépolis ఎ/సి - 11.10,2.00,7.35
Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
ఎ/సి - 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
ASIAN ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
MULTIPLEX ఎ/సి - 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,2.30,9.30 | **గంగ** - గడ్డిఅన్నారం 2.15,9.15
టివోలి - సికింద్రాబాద్ 1.50,4.30,7.10 | **షెహన్ షా** - హెచ్ఎంటి చింతల్ 11.30AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30 | **స్వప్న** - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ 70 ఎంఎం ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం | **స్వప్న** 70 ఎ/సి - కాటేదాన్
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ | **దేవి** 70 ఎంఎం ఎ/సి - జడ్చర్ల
కృష్ణ సినిమా 70 ఎ/సి - నాగారం | **మహేశ్వరి** ఎ/సి - నారాయణ్‌పేట్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్

శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సీతారామా - మణుగూరు
దుర్గా కళామందిర్ - జగిత్యాల

విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
రేపటి నుండి:
వెంకటేశ్వర - నల్గొండ

రంగా ఎ/సి - వనపర్తి
భవాని 70 ఎ/సి - పరిగి
కేజేఆర్ ఎ/సి భువనగిరి
బాలాజీ ఎ/సి సిద్దిపేట



అంజలి - సికింద్రాబాద్
PVR - కూకట్‌పల్లి | - అమీర్‌పేట్ | - కూకట్‌పల్లి | - కొంపల్లి
అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్
త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మరిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



పద్మావతి ఎ/సి కాంప్లెక్స్ కాచిగూడ
11.30,2.30,6.00,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45 PM
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ - సికింద్రాబాద్ 5.00 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర స్వప్న మాల్ 70 ఎ/సి - బీదర్
శెట్టి మల్టీప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - గుల్బర్గ
మీరజ్ సినిమాస్ 70 ఎ/సి - గుల్బర్గ
ముక్తా ఎ2 సినిమాస్ ఎ/సి - గుల్బర్గ



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
- కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
- మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** 70 ఎ/సి - కరీంనగర్ | SVC **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి

రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి



దరువేస్తున్న కళాకారిణి

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక..

జానపదం

● కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ● ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం



జానపద ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

నల్లగొండ కల్చరల్: సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక జానపదం అని, జానపదులనుంచి పుట్టిన జానపద కళలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన జానపద జాతరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలనంచేసి కళల ప్రదర్శనను ప్రారంభించారు. శ్రమ జీవనంనుంచి పుట్టింది జానపదమని, అలాంటి జానపదులకు ఆదరణ తగ్గుతున్న తరుణంలో కళాకారులు ఆ కళకు జీవం పోసే విధంగా ప్రదర్శనలివ్వటం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ పథకాల్లో కళాకారుల సేవలను ఉపయోగించుకుంటామన్నారు. కళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులందరినీ సన్మానించనున్నట్లు తెలిపారు. కళాకారుల సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం చందునాయక్ బృందంచే లంబాడా నృత్యం, కేతేపల్లికి చెందిన డి.రాణి మహిళా డప్పుల నృత్య ప్రదర్శన, యాదగిరి చిరుతల భజన, వినయ్ యక్షగాన ప్రదర్శన, హైమావతి కోలాట బృందం, సైదులు గ్రూప్ పల్లె సుద్దులు, మురళీ డప్పు వాయిద్యం, పరమేష్ ఆధ్వర్యంలో బోనాల ప్రదర్శన వంటి కళారూపాలతోపాటు తెలంగాణ సాంస్కృతిక కళా బృందం పాడిన జానపదపాటలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల అనంతరం కళా బృందాలకు మెమొంటోలను అందజేశారు. అంతకు ముందే ఎన్జీ కళాశాలనుంచి వివిధ కళారూపాలతో ప్రదర్శనగా టౌన్‌హాల్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఖీమ్యానాయక్, డీపీఆర్‌వో నాగార్జున, సాంస్కృతిక సారధి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్, వేముల పుష్పలత, శ్రీనివాస్, అంబటి వెంకన్న, బక్క పిచ్చయ్య, ఎలికట్టె శంకర్‌రావు పాల్గొన్నారు.

కళాకారుల ప్రదర్శన





కళాకారులకు మెమొంటోలు అందజేస్తున్న కలెక్టర్



కోలాటం వేస్తున్న మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్

సంకల్ప సిద్ధిలో ప్రతిఒక్కరూ..

భాగస్వామ్యం కావాలి

● ఎంపీ గుత్తా సుఖేందర్, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సదస్సుకు హాజరైన మహిళా రైతులు

త్రిపురారం: వ్యవసాయంలో రెండింతలు ఆదాయం పెంచేందుకు మోదీ ప్రభుత్వం ప్రక టించిన సంకల్పసిద్ధిలో ప్రతి రైతు భాగస్వా మ్యంకావాలని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కంపసాగర్ కృ షి విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగిన సంక ల్ప సిద్ధి, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, ఆర్యా ప్రాజెక్టు సహకారంతో జరిగిన రైతు సదస్సుకు హాజరయ్యారు. ఎంపీ, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనచేశారు. సంకల్ప సిద్ధిపై రైతులతో ఏడు అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. రైతులు ఒక్క పంటనే ఎ క్కువగా సాగు చేయడంవల్ల పండించిన పం టకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులకను గుణంగా రైతులు పంటలు సాగు చేయాలన్నా రు. పంటలు నష్ట పోయినపుడు బీమా చెల్లిం పులు కష్టతరమవుతున్నందున రాష్ట్రంలో ప్రత్యే కంగా బీమా కంపెనీ ఏర్పాటు చేయాలని మఖ్యమంత్రికి విన్నవించామన్నారు. కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ యోజన బీమా పథకంలో భాగంగా ప్ర కృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు ఈ పథకం కింద రైతులు పంట నష్టపరిహారం పొంద వచ్చన్నారు. అనంతరం సంకల్ప సిద్ధి, ఆర్యా ప్రాజెక్టు సంబంధించిన పుస్తకాలను ఆవిష్క రించారు. సంకల్పసిద్ధిపై ప్రధానమంత్రి మా ట్లాడే వీడియోను ప్రదర్శించారు. ఆర్యా ప్రాజె క్టు పథకం కింద లబ్ధిదారులకు గొర్రెలు, వ్యవ సాయ పరికరాలు, బేకరి సామగ్రిని పంపిణీ చేశారు. ఉత్తమ రైతులకు బహుమతులు అం దజేశారు. ఆదర్శ పాఠశాలలో మొక్కలు నా టారు. కార్యక్రమంలో జేడీఏ నర్సింహరావు, ఎంపీపీ ధూళిపాల ధనలక్ష్మి రాంచంద్రయ్య, డాక్టర్ వెంకటరమణ, అసోసియేట్ డైరెక్టర్ ఆ ఫ్ రీసెర్చ్, డాక్టర్ చారి అప్పాజి డైరెక్టర్ ఐసీ ఏఆర్, ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ గోవర్ధన్, అవిల్‌కుమార్, కేవీకే పోగ్రాం కో-ఆర్డినేటర్ బాలాజీనాయక్, శాస్త్రవేత్తలు శంకర్, వీరాం జనేయులు, హరిక, కృష్ణవేణి, టీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



క్రోమగ యుద్ధ విద్యపై శిక్షణ పొందుతున్న పోలీసులు

క్రోమగ యుద్ధ విద్యపై శిక్షణ

నల్లగొండ క్రైం: జిల్లాలోని పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో వెపన్ ట్యాక్టికల్ ట్రైనింగ్‌పై శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం పరేడ్ మైదానంలో జరుగుతున్న శిక్షణను ఎస్పీ పరిశీలించి మాట్లాడారు. 15మంది పోలీసు సిబ్బందికి వెపన్ ట్యాక్టికల్‌తోపాటు ఇజ్రాయిల్ దేశానికి చెందిన 'క్రోమగ యుద్ధ విద్య'పై ఎస్‌బీ టీం ఆధ్వర్యంలో వారం రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ శిక్షణ ద్వారా విధి నిర్వహణలో శత్రువులు, దొంగలనుంచి, ధర్నాల సమయంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైనా తమకు తాము రక్షించుకుంటూ మానవ హక్కులకు భంగం కలగకుండా చట్టాలకు లోబడి నేరస్తులను తమ ఆధీనంలోకి తీసుకోవాలనే దానిపై అవగాహన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఓఎస్‌డీ శ్రీనివాస్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తీజ్





కొండమల్లేపల్లిలోని గౌరికుంట తండాలో బుధవారం రాత్రి తీజ్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీజ్ బుట్టలతో ప్రదర్శన నిర్వహించారు.

(కొండమల్లేపల్లి)